
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 1, సెప్టెంబర్ 2023 — 16 పేజీలు


## ఐక్యంగా పనిచేయండి అండగా ఉంటా

సూర్యాపేటలో బిజెపి గెలుపు ఖాయం

బిజెపి సమావేశంలో తరుణ్‌చుగ్ పిలుపు



16లో...





- సమీక్షా సమావేశంలో నిర్ణయం
- కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి
- ఛలో హైద్రాబాద్ కార్యక్రమ విజయంతానికి కార్యాచరణ

# ఒంటరి పోరుకు బిజెపి సమయాత్తం

## అన్ని నియోజకవర్గాల్లో పోటీ

ప్రభాతవార్త, సూర్యాపేట : జరగబోయే శాసనసభ ఎన్నికలను బిజెపి కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కేంద్రంలో వరుసగా రెండు సార్లు మోదీ నాయకత్వంలో అధికార పగ్గాలు చేపట్టడం దేశంలోని పలు రాష్ట్రాల్లో కాషాయ జెండా ఎగరడంతో తెలంగాణలో కూడా అధికారం చేపట్టాలనే కుతూహలంతో బిజెపి అధిష్టానం ఉంది. ఈ క్రమంలోనే పక్కా ప్రణాళికతో వ్యూహంతో కార్యాచరణను రూపొందించి ముందుకు సాగుతుంది. పార్టీ అధిష్టానం, పార్టీ శ్రేణులు ఈసారి అధికారం మాదే అనే ధీమాతో బిజెపి ఎన్నికల కదన రంగంలోకి దూకుతుంది. పార్టీ దూకుడు కూడా పెంచింది. ఇప్పటికే రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్‌తో ఢీ అంటే ఢీ అంటుంది బిజెపి. మాటల యుద్ధం, ఇరు పార్టీల అగ్రనాయకుల మధ్య నేటికీ కొనసాగుతుంది.

2లో...

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు

రూ. 7.50 లక్షలు నగదు రికవరీ



2లో...

## వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలతో సమీక్ష సమావేశం



వైద్యులు చికిత్సతో పాటు వివిధ శాఖల సమన్వయంతో నివారణ చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

16లో...

## యూరియా ధరలకు రెక్కలొచ్చాయి..




16లో...

యూరియా కోసం బారులుతీరిన రైతులు

బ్లాక్‌లో యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నా.. పట్టించుకోని అధికారులు

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్



- అధికారి మారడంతో అడ్డదారులు
- హద్దుఅదుపు లేకుండా రెచ్చిపోతున్న రియల్టర్లు
- ఇటువైపు నిషేధాజ్ఞలు బోర్డులు
- అటువైపు దర్జాగా రిజిస్ట్రేషన్‌లు
- విచారణ నివేదికలను తొక్కి పెడుతున్న అధికారులు

గుండాల, ప్రభాతవార్త : ఓ వైపు నిషేధ బోర్డులు .. మరోవైపు .. పక్షం రోజుల్లో ముగ్గురు అధికారులు మారడంతో ఓ రియల్టర్ దాన్ని ఆసరాగా చేసుకుని నిబంధనలకు విరుద్ధంగా మరోవైపు అక్రమ వెంచర్లకు నాలా కన్వర్షన్ ప్రొసీడింగ్‌లు పొందేందుకు అడ్డదారులు తొక్కే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వివరాలలోకి వెళితే ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహిస్తూ కొంతమంది అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ లబ్దిదారులకు కుచ్చుటోపీ పెడుతున్న వైనంపై ఇటీవల ప్రభాతవార్త ధారావాహిక వార్త కథనాలతో అనేక అవకతవకలను సమగ్రమైన వివరాలతో వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఇది ఇలా ఉంటే ఇటీవల త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్టిలో పెట్టుకుని మండల తహసిల్దార్ బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపించారు.

2లో...

# ఒంటరి పోరుకు బిజెపి సమాయాత్తం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని, ప్రభుత్వ అవినీతిని బయటపెట్టి జరగబోయే ఎన్నికల్లో చరమగీతం పాడాలనే సంకల్పంతో బిజెపి దూకుడుగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ ఆందోళనలు సైతం చేపడుతుంది. అరెస్టులకు వెనుకాడడం లేదు. పార్టీ శ్రేణులను ప్రోత్సహిస్తూ ధైర్యం చెబుతూ ఎన్నికల సమరానికి బిజెపి శ్రేణులను సిద్ధం చేస్తుంది పార్టీ అధినాయకత ్వం. డబుల్ ఇంజిన్ సర్కారు రావాలంటూ కొంత కాలంగా రాష్ట్రంలో బిజెపి నాయకత్వం ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నందున రాష్ట్ర పగ్గాలు కూడా చేపడితే తెలంగాణ రా ష్ట్రాన్ని అభివృద్ధిపర్చడంతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించవచ్చనే నమ్మకం, విశ్వాసంతో బిజెపి అడుగులు వేస్తుంది. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రెండు రోజుల నుండి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆగస్టు 30న నల్లగొండలో నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాలలోని పార్టీ పరిస్థితిపై ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి తరుణ్ చుగ్ సమీక్ష నిర్వహించారు. యూత్ కమిటీల నియామకం, సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై నాయకులతో తరుణ్ చుగ్ సమీక్ష చేశారు. మేరా మాటీ మేరా దేశ్ కార్యక్రమ యోజన, ఓటర్ లిస్టు పరిశీలన, కొత్త బూత్ కమిటీల నియామకం, ఎమ్మెల్యే ప్రభాస్ యోజన జరిగిన తీరు తదితర అంశాలను నాయకులతో సమీక్ష చేశారు. పార్టీ మండల శాఖల అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు నియోజకవర్గాల భాద్యులను ఈ సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో బిజెపి నిర్వహించిన సమ్మేళనాలపై తరుణ్‌చుగ్ ఈ సమావేశంలో నాయకులతో చర్చించారు. సెప్టెంబర్ 7న ప్రజా సమస్యలపై బిజెపి ఛలో హైద్రాబాద్ కార్యక్రమ ం తలపెట్టింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. పెద్ద ఎత్తున జనాన్ని తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సెప్టెంబర్ 17న నిర్వహించే కార్యక్రమాలపై కూడా నాయకులు సమావేశంలో చర్చించి కార్యాచరణను రూపొ ందించారు. జరగబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై తరుణ్‌చుగ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గురువారం సూర్యాపేటలో కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని పార్టీ ముఖ్య నాయకలతో తరుణ్‌చుగ్ నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పరిస్థితులను సమీక్షించారు. పలు సూచనలు చేశారు. ఈసారి ఎన్నికల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేయనుంది. ఈ విషయాన్ని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోటీ విషయమై సమీక్షా సమావేశాల్లో చర్చించినట్లు పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒంటరి పోరుకు బిజెపి సమాయాత్తం అవుతుందనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ప్రస్తుతం బిజెపితో కలిసి వచ్చే పార్టీలు కూడా కనిపించడం లేదు. రాజకీయ సమీకరణలను బేరీజు వేసుకుని ఎలాంటి పొత్తులు లేకుండా ఒంటరిగా పోటీ చేయాలనే నిర్ణయానికి బిజెపి వచ్చింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక కసరత్తు కూడా పార్టీ అధిష్టానం చేస్తుంది. అన్ని నియోజకవర్గాల నుండి సమాచారం తీసుకుని సమర్థవంతమైన వ్యక్తులకు గెలుపొందే అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చే దిశగా పార్టీ నిర్ణయాలు తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఈ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. గత తొమ్మిదేళ్ల కేంద్ర ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఉజ్వల యోజన, అటల్ పెన్షన్ యోజన, ఆవాస్ యోజన, బేటీ బచావో బేటీ పడావో, పీఎంశ్రీ, జన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, స్వచ్ఛభారత్, మేక్ ఇన్ ఇండియా, అయుష్మాన్ భారత్ తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందున ప్రజలకు తెలియపరచి ఎన్నికల్లో గెలుపొందే దిశగా బిజెపి శతవిధాలా ప్రయత్నిస్తుంది. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం విపరీతంగా పెంచిన నేపథ్యంలో ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. రూ. 200 గ్యాస్ ధర తగ్గించిన కేంద్ర ప్రభుత్వం త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గించేలా చర్యలు తీసుకుంటుంది. ప్రజల నుండి పార్టీకి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు బిజెపి ఆచితూచి అడుగులు వేస్తుంది. ఇది ఇలా ఉండగా ఆగస్టు 27న జరిగిన కేంద్ర మంత్రి అమిత్‌షా సభ విజయవంతం కావడంతో బిజెపి శ్రేణుల్లో జోష్ నింపింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్‌గా పెట్టుకుని కేంద్ర మంత్రి అమిత్‌షా విమర్శలు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేననే విషయాన్ని కూడా గుర్తు చేసిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 7న ప్రజా సమస్యలపై ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని బిజెపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జనాన్ని కూడా పెద్దగా తరలించనున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో ఎన్నికల హీట్ పెరిగింది. ఆయా పార్టీలు ఎన్నికల వ్యూహాలను రూపొందించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ ఆధిపత్యాన్ని ప్రదర్శించి అధికారం చేజిక్కించుకోవాలనే రెట్టింపు ఉత్సాహంతో కృషి చేసు ్తన్నాయి. ఓటర్లు కూడా రాజకీయ పరిస్థితులు, సమీకరణలను గమనిస్తూ సమయానుకూలంగా తెలివిగా వ్యవహరించేందుకు నిర్ణయించుకున్నారు.

# దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు

## రూ. 7.50 లక్షలు నగదు రికవరీ



**కోదాడ రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త** : పట్టణంలో ఈ నెల 26న లక్ష్మీ ఎలక్ట్రికల్ షాపులోని మూడవ అంతస్తులోకి ప్రవేశించి బెల్లంకొండ రఘు ఇంట్లో బీరువాలోని రూ. 9.50 లక్షల నగదును దొంగిలించిన నిందితుడిని అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ రాము తెలిపారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ఎస్ఐలు రామాంజనేయులు, యాదవేంద్రరెడ్డిలు తమ సిబ్బందితో కలిసి గురువారం తెల్లవారుజామున ఎల్ఐసి ఆఫీస్ వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా రెండు స్క్రూ డ్రైవర్లు కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా కృష్ణా జిల్లా ముదినేపల్లి మండలం పెద్దగొన్నూరు గ్రామానికి చెందిన గుబిలి సుబ్రహ్మణ్యం ఇటీవల పట్టణంలో బెల్ల ంకొండ రఘు నివాసంలో చేసిన దొంగతనం గురించి అంగీకరించాడన్నారు. చిన్నతనం నుండే తాగుడు, పేకాట, జల్సాలకు అలవాటుపడిన సుబ్రహ్మణ్యంపై మచిలీపట్నం, భీమవరం, కలిదిండి, కైకలూరు, ముదినేపల్లి, పామర్రు, జగ్గయ్యపేట, ఉయ్యూరు, పెదన, బంటుమిల్లి, తెలంగాణలోని సూర్యాపేటలో సూమారు 45 కేసులు ఉన్నాయని తెలిపారు. పలు కేసులలో జైలుకు వెళ్లి వచ్చాడని, కొన్ని కేసుల్లో శిక్షలు పడ్డాయన్నారు. ఈ నెల 26న బెల్లంకొండ రఘు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో కూతురు వివాహం కోసం దాచిపెట్టిన రూ. 9.50 లక్షల నగదును దొంగిలించాడని, వాటిలో రూ. 2 లక్షలు పేకాటలో పోగొట్టినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి రూ. 7.50 లక్షలు నగదు రికవరీ చేసి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపర్చినట్లు తెలిపారు. అంతరాష్ట్ర దొంగను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన సిఐ రాము, ఎస్ఐలు రామాంజనేయులు, యాదవేంద్రరెడ్డి, సిబ్బంది యల్లారెడ్డి, సతీష్‌నాయుడులను ఎస్పీ రాజేంద్రప్రసాద్ అభినందించి రివార్డులు ప్రకటించారు.

# ఆదేశాలు బేఖాతర్

మొదటి పేజీ తరువాయి




ఇందులో భాగంగా స్థానిక తహసిల్దార్ బదిలీపై ఇతర జిల్లాకు వెళ్ళడంతో కొత్తగా మరో తహసిల్దార్ బదిలీపై గుండాలకు వచ్చారు. దీన్ని ఆసరాగా చేసుకున్న గుండాల మండలం అనంతారం గ్రామ రెవెన్యూ శివారులో ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికారికంగా వెంచర్ నిర్వహించే ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకునేందుకు ధరణి మీ సేవా ద్వారా నాలా కన్వర్షన్ పొందేందుకు స్లాట్ బుక్ చేసి స్థానిక అధికారులను మెప్పించే ప్రయత్నంలో పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. వాస్తవంగా వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చే ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికారక వెంచర్ల నిర్వహించే ప్రదేశం సుద్దాల ఊర చెరువులోని నీటి ప్రవాహం పోతుంది. వాస్తవంగా ఎట్‌టీఎల్ పరిధిలోని వచ్చే భూములను ఎట్టి పరిస్థితుల్లో నాలా కన్వర్షన్ చేయొద్దనే నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికి సదరు రియల్ ఎస్టేట్ నిర్వాహకులు ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్‌గా నిర్వహించేందుకు ప్రయత్నాలు జోరుగా సాగిస్తున్నారు. అనంతారం గ్రామంలో అనధికారిక వెంచర్ నిర్వహిస్తున్న రియాల్టర్ అధికారిక వెంచర్‌గా అనుమతులు పొందేలా సర్వ ప్రయత్నాలు చేసినప్పటికి నిబంధనలు అనకూలంగా లేకపోవడంతో అడ్డదారులు తొక్కే ప్రయత్నాలు ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అనదికారిక వెంచర్లు నిర్వహించే సదరు రియాల్టర్ నాలా కన్వర్షన్ చేసి సబ్ రిజిష్టర్ కార్యాలయంలో గజాలుగా పట్టాలు మార్పిడి చేసే పూచి నాదేనంటూ అనేకమంది లబ్ధిదారుల నుండి లక్షల రూపాయలు అడ్వాన్స్‌గా తీసుకుని నమ్మించే ప్రయత్నాలకు తెరలేపారు. నిబంధరలకు విరుద్ధంగా ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహించడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టడంతో పాటు లబ్ధిదారులను నట్టేట ముంచే ప్రయత్నంలో జరుగుతున్న కుట్రలపై ప్రభాతవార్త కూపీ లాగి బట్టబయలు చేయడంతో సంబంధిత అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గుండాల మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనధికారిక వెంచర్ల బాగోతంపై సమగ్రమైన నివేదికలు తయారు చేసి పంపాలంటూ అటు జిల్లా కలెక్టర్, ఇటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలోని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు అనధికారికంగా వెంచర్లుగా నిర్వహిస్తున్న ప్రదేశాల్లో సదరు భూములు అమ్మడం, కొనడం నిషేధమంటూ బోర్డులు పెట్టడంతో పాటు సంబంధిత గ్రామపంచాయతీల నోటీసు బోర్డులో లిఖితపూర్వకంగా స్పష్టంగా పేర్కొన్నారు. ఒకవైపు అనధికారిగా వెంచర్లు బాగోతంపై వెంచర్ల బాగోతంపై విచారణ జరుగుతున్న తరుణంలోనే మరోవైపు గుండాల తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే తహసిల్దార్ బదిలీ కావడంతో జిల్లా స్థాయిలో ఉన్న ఉన్నతాధికారులు బదిలీ కావడంతో తిరిగి రియాల్టర్‌లు అడ్డదారిలో అధికారులను మచ్చిక చేసుకుని మరో మారు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకుని నాలా కన్వర్షన్ ప్రొసీడింగ్‌లు పొంది ప్రభుత్వ నిబంధణలకు పూర్తి విరుద్ధంగా సబ్ రిజిష్టర్ కార్యాలయంలో గజాలుగా ప్లాట్లు రిజిస్టేషన్‌లు, చేసే ప్రయత్నాలు గట్టిగా సాగుతున్నట్లు తెలుస్తుంది. అధికారుల కనుసన్నల్లో నిబంధనలకు తుంగలో తొక్కుతూ రియల్ మాయజాలంతో రిజిస్టేషన్‌ల పర్వం కొనాసాగిస్తున్నారు. ఫామ్‌ల్యాండ్ ముసుగులో రిజిష్టేషన్‌లకు గుండాలం మండలంలో మళ్లీ రియల్టర్లు తెరలేపారు. ధనార్జనే ధ్యేయంగా రియల్టర్లు అడ్డదారులు తొక్కుతున్నారు. వారి మాయాజాలానికి అమాయకజనం బలవుతున్నారు. మండలంలో అనంతారం, మరిపడిగ, వెల్మజాల తదితర గ్రామాల్లో ఫామ్‌ల్యాండ్స్ వ్యాపారం గుంట భూమి సుమారుగా రూ.5లక్షలుగా జోరుగా సాగుతుంది. నిబంధనల ప్రకారం వెంచర్లు ఏర్పాటు చేస్త రోడ్లు, పార్కులకు కొంత మేర స్థలం వదులుకోవాల్సి వస్తుంది. నాలా పర్మిషన్ కోసం లక్షల రూపాయలు వెచ్చించాల్సి ఉంది. ఇక్కడే రియల్టర్‌లు తెలివిగా ఆలోచిస్తున్నారు. అధికారులను ప్రసన్నం చేసుకుని ఫామ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్‌లకు చేయిస్తున్నారు. గుంట, రెండు గుంటల చొప్పున విక్రయాలు చేపడుతున్నారు. ఒక గుంట రిజిస్ట్రేషన్‌కు అధికారులకు ముడుపులు ముట్టజెప్పి నిబంధనలకు విరుద్ధంగా పట్టాల మార్పిడి జరుగుతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రియల్టర్లు, అధికారుల తీరుతో ప్రభుత్వానికి కోట్లల్లో ఆదాయం గండిపడుతోంది. ఇటీవల వెల్మజాల గ్రామంలో ఒక సర్వే నెంబర్‌లో ఒక్క ఎకరం వందలబై నెంబర్‌లుగా రిజిస్ట్రేషన్ కావడమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఇప్పటికైనా జిల్లా ఫామ్ ల్యాండ్ దందాపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిజానికి ఈ ఫామ్‌ల్యాండ్స్ విక్రయాలకు ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. దీంతో రియల్టర్‌లు వందలాది ఎకరాలను వెంచర్లుగా చేసి ఫామ్‌ల్యాండ్స్ పేరుతో యద్ధేశ్చగా విక్రయాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ అనుమతులు పొందాలంటే ముందుగా నాలా అనుమతి పొంది గ్రామపంచాయతీకి సదరు వెంచర్‌లో 10వ వంతు పార్కులో, ఇతర సౌకర్యాల కోసం కేటాయించాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ప్రతి ఎకరం 10 గంటలు ఎక్కడైతే వెంచర్ చేస్తారో ఆ గ్రామపంచాయతీకి కేటాయించాల్సి ఉంటుంది. పైగా రోడ్డు వెడల్పు కనీసం 33 ఫీట్లతో చేపట్టాలి. మురుగు నీరు వెళ్ళేందుకు డ్రైనేజీ సౌకర్యం, వీధిలైట్లు, నీటి సరఫరా, పార్కులు వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. వీటన్నింటికి అనుమతులు పొందాలంటే రియల్టర్‌లకు ఖర్చు తడిసి మోపెడవుతుంది. ఖర్చు విషయం పక్కన పెడితే రోడ్ల కోసం, గ్రామపంచాయతీ కేటాయించాల్సిన స్థలం కోసం ఎక్కువగా భూమిని వదులుకోవాల్సి ఉంటుంది. దీంతో వ్యాపారులు ఫామ్ ల్యాండ్స్ ముసుగులో వెంచర్లను విచ్చలవిడిగా విక్రయిస్తూ కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల అధికారులు కూడా రియల్టర్‌లతో కుమ్మక్కై ఒక గుంట రిజిస్ట్రేషన్‌కు రూ.5వేల నుండి రూ.10వేల వరకు తీసుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఈ లెక్కన ఎకరాం ఫామ్ ల్యాండ్ రిజిస్ట్రేషన్‌కు అధికారులకు లక్షల రూపాయల వరకు ముట్టజెబుతున్నట్లు తెలుస్తోంది. అదికారులను ప్రసన్నం చేసుకుని ఫామ్‌ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయడంతో రియల్టర్‌లకు అనుమతుల కోసం వెచ్చించే ఖర్చు భారీగా తగ్గింది. వీటిలో అధిక భాగం గుంట, రెండు గుంటలు, ఐదు గుంటల రిజిస్టేషన్‌లకు కావడం గమనార్హం. ఆరు నెలల క్రితం వెల్మజాల గ్రామంలో రెండు బైనంబర్లుగా ఉన్న ఒక సర్వే నెంబర్ ఆరు నెలల తరువాత 60 బై నెంబర్లుగా విభజించబడి పాస్ పుస్తకాలు జారీ అయ్యాయంటే ఫామ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్‌లు ఏ మేరకు జరుగుతున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే అధికారులు మాత్రం ఫామ్ ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయడం లేదని చెబుతూనే గుట్టుచప్పుడు కాకుండా ఈ తంతు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఫామ్ ల్యాండ్ పేరిట వెంచర్లలో కేవలం రోడ్లు మాత్రం వేసి అన్ని అనుమతులు ఆ తరువాత ఇస్తామని ప్రజలను నమ్మిస్తూ హైద్రాబాద్, విజయవాడతో పాటు ఇతర రాష్ట్రాల వంటి ప్రాంతాల నుండి కొనుగోలుదార్లను తీసుకువచ్చి ప్లాట్లను విక్రయిస్తున్నారు. వెంచర్ల నిర్వహణకు అనుమతులు ఉన్నట్లుగా వారితో నమ్మ బలుకుతున్నారు. జిల్లాలో జరుగుతున్న ఈ ఫామ్ ల్యాండ్ అక్రమ వ్యాపారంపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు దృష్టి సారించి కొరడా జల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా ఇటీవల పూర్తి నిబంధన విరుద్ధంగా గంట అరగంట చొప్పున రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు అదే భూములను వ్యవసాయేతర భూములుగా కన్వర్షన్ ప్రోసీడీలు పొంది దర్జాగా నిబంధనలకు విరుద్ధంగా సబ్ రిజిష్టర్ కార్యాలయంలో గజాలుగా ప్లాట్ల మార్పిడి జరిగిన వ్యవహారంపై లోతైన విచారణ జరపాంటూ జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంఘటన మరువక ముందే తిరిగి నిబంధనలకు విరుద్ధంగా నాలా కన్వర్షన్ చేసుకునేందుక కొంతమంది రియాల్టర్‌లు తన పలుకుబడి ఉపయోగించి అధికారులను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలను విస్మరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టడంతో పాటు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చే నాలా కన్వర్షన్ వ్యవహారాలపై కొరడా జలపిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

# కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశం

*కేతేపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త :*

కేతేపల్లి మండలం చీకటిగూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కోట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కోట పుల్లయ్య, మైనార్టీసెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యండి యూసుఫ్‌జానీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బయ్య ముత్తయ్య యాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, చీకటిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి కోట వెంకన్న, ఉపాధ్యక్షులు గోపయ్య, ఎన్‌ఎస్‌యుఐ నాయకుడు గణేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభాకర్, వడ్డే నాగేశ్వర్‌రావు, రామకోటయ్య, బలరాములు, కోట యాదగిరి, కోట



చినరామయ్య, రామకృష్ణ, వడ్డే ఎల్లేష్,వడ్డే శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకురాలు నాగమణి, నారాయనమ్మ, ధనమ్మ,రజిత మరియు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎరుకల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలి

**కండెల వెంకటేశ్వర్లు**

*నాగార్జునసాగర్,ఆగస్టు 31, ప్రభాతవార్త:*



ఎరుకల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించాలని ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు కోరారు. ఎరుకల హక్కుల పోరాట సమితి 26వ వార్షికోత్సవ సందర్భంగా నాగార్జునసాగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్‌లో దశాబ్దాల కాలంగా ఎరుకలు వారికి నివాస గృహాలు ఇతర సౌకర్యాలు లేకుండా కాలం గడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఎరుకలకు డబుల్‌బెడ్ రూమ్ కేటాయించాలని అదేవిధంగా ప్రత్యేక నిధులను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శంకరయ్యతో పాటు బారాస నాయకులు సంపత్, బ్రహ్మారెడ్డి, సత్యనారాయణ, విక్రం, రాహుల్, కాటు కృష్ణ, టిఆర్‌ఎస్‌కెవి నాయకులు బషీర్ వైస్ చైర్మన్ బిస్నీ, కౌన్సిలర్లు రామకృష్ణ, రమేష్ జి, మంగ్తానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*చిలుకూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త ;*

మండలంలోని అన్ని గ్రామాలలో రాఖీపౌర్ణమి వేడులను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఏ గ్రామంలో చూసిన అక్కా తమ్ముళ్ళ, అన్నా చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించి ప్రెమానురాగాలు చాటుకుని ఆత్మియతను చాటుకున్నారు. అన్ని సమయాలలో తమకు రక్షణగా ఉండాలని అదేవిదంగా తనను రక్షించే అన్నా తమ్ముడు కూడా సుఖసంతోషా లతో ఉండాలని కోరుకుంటూ చెల్లి రాఖీ కడుతుంది. సంవత్సరానికొక్క సారి కలుసుకొని ఆత్మియత బంధాలను పెంపొందించుటకు రాఖీ సౌర్ణమి దోహదపడుతుంది. ఈ సందర్భంగా ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య. జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, సర్పంచ్ కొడారు వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మణ్ అల్సకాని జనార్ధన్‌లు ప్రజలకు రాఖీ సౌర్ణమి శుభాకాంక్షలు

## పిడియాట్రికల్స్ మెడికల్ ఫలితాల్లో ర్రాష స్థాయి మొదటి ర్యాంకు సాధించిన బోయిని విజయ ప్రసన్న

*చౌటుప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన బోయిని విజయ ప్రసన్న తెలంగాణ రాష్ట్రంలో పిడి పిడియాట్రిక్స్ మెడికల్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించారు. గురువారం స్థానిక 18వ వార్డు కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సత్కరించారు. పట్టణానికి చెందిన బోయిని ముత్యాలు-లక్ష్మీ దంపతుల కుమార్తె రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించడంతో చౌటుప్పల్‌కు ప్రత్యేక గుర్తింపు లభించిందని, హైద్రాబాద్‌లోని నీలాఫర్ ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తుండటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కాసోజు గోవర్ధన్‌చారి, కాసోజు లింగాచారి, గుర్రం వెంకటేశం, చింతల సాయిలు, మెట్టు రామచంద్రారెడ్డి, ఓర్సు రాజు, కాసోజు మధు, కాసోజు కిరణ్, కుంటల శశికాంత్ తదితరులున్నారు.

## న్యాయవాదులపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

*కోదాడ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త*

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాసనాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని కోర్టు ఆవరణలో ఉత్తరప్రదేశ్‌లో వరుసగా న్యాయవాదులపై కొందరు దుండగులు దాడి చేయడాన్ని ఖండిస్తూ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మహిళా న్యాయవాదులపై పోలీసులు లాఠీచార్జి చేయడం చాలా దురదృష్టకరమన్నారు. న్యాయవాదులపై రోజు రోజుకు పెరుగుతున్న దాడుల పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, పాషా, వేజెళ్ల రంగారావు, గట్ల నర్సింహారావు, బాల నర్సయ్య, రియాజ్, ఉయ్యాల నర్సయ్య, మంద వెంకటేశ్వర్లు, కోదండపాణి, నాగరాజు, హేమలత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,31ఆగస్టు,ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం గొట్టిముక్కుల గ్రామంలో పెద్దమ్మ పండుగ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. పెద్దమ్మతల్లి అనుగ్రహంతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,ఎరుకల యాదయ్య, బాధ్యనాయక్, గంగలి పర్వతాలు, శ్రీను, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

*కోదాడ రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*

మండల పరిధిలోని యర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు దీర్ఘకాలిక రుణాల కింద నాబార్డు నుండి మంజూరైన రూ. 30 లక్షల నిధులను గురువారం సంఘ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా చైర్మన్ నలజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఇంకా మిగిలిన రైతులకు సుమారు రూ. 30 లక్షలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు గుగులోతు సైదా, గుగులోతు సాజి, భీమా, గుగులోతు విజయ, చిలకమ్మ, సంఘ కార్యదర్శి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ

*గరిడేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త*



మండలంలో సోదరభావానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రజలు కన్నులపండుగగా జరుపుకున్నారు. ప్రతి ఇంటిలో ఆడపడుచల రాకతో కళకళలాడాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాఖి దుకాణాలు, స్వీట్ల దుకాణాల వద్ద మహిళల, యువతుల చిన్నారుల సందడి కనిపించింది. హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డికి గరిడేపల్లి ఎంపిటిసి కడియం స్వప్న రాఖి కట్టి ఆయన ఆశ్వీరాదం తీసుకున్నారు. ఈసందర్భంగా మండల ప్రజలకు రాఖి పండుగ శుభాకాంక్షలు తెలిపా రు. రాఖి పండుగ సందర్భంగా స్థానిక శివాలయంలో ఆలయ అర్చకులు కొంపెల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఒకరికొకరు రాఖి కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 31:*

అక్కతమ్ముడు, అన్నాచెల్లెళ్ల అనుబంధాలకు ప్రతికగా నిర్వహించుకునే రాఖీపౌర్ణమిని గురువారం హాలియా మున్సిపాలిటీలో, అనుముల మండలం లో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే సోదరీమణులు సోదరుల ఇంటికి వెళ్లి నివాళిలతో సోదరులకు రాఖీలను కట్టారు. అదే విధంగా స్వీట్ తినిపించి నోరు తీపి చేశారు. ఈసందర్భంగా సోదరులు తమకు ఉన్నదాంట్లో శక్తిమేరకు అడపిల్లలకు ఇచ్చి తృప్తిపరుస్తారు. కాంగ్రెస్ ఖపర్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డికి అనుముల పార్టీ కార్యాలయంలో మహిళలలు, చిన్నారులు రాఖీలను కట్టారు.

## సామూహిక జంధ్యాధరణ

*నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త*

శ్రావణ మాసం పౌర్ణమి తిధిని నూలు పౌర్ణిమగా ఆచరించే పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం రాఖీ పౌర్ణమి సందర్భంగా స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ ప్రధానార్చకులు గుండెపూడి జానకి రామశర్మ ఆధ్వర్యంలో పద్మశాలి కులబాంధలందరి చేత గణపతి పూజా అనంతరం సామూహిక సంధ్యాధరణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు.కార్యక్రమంలో దాదాపు 50 మంది పద్మశాలి కులస్థులు పాల్గొని జంధ్యాధరణ చేసుకున్నారు.



# పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

*కోదాడ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త*

హమాలీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని హమాలీ అడ్డ వద్ద టౌన్ బజార్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా హమాలీ కార్మికుల వేతన ఒప్పందం అగ్రిమెంట్ చేసుకున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన డీజిల్, పెట్రోల్, నిత్యావసర సరుకులు, వంట గ్యాస్ ధరలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలన్నారు. 50 ఏళ్ల దాటిన హమాలీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన కార్మికులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కార్మికుల




సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ముత్యాలు, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పొయిలపంగు కాటయ్య, కారి ్మకులు రాముడు, ధనమూర్తి, శ్రీనివాస్, చంద్రయ్య, లక్ష్మీనారాయణ, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోడ్రాయి పండుగ నిర్వచనం

*కోదాడ రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందని, రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ వారి వారి మత ఆచారాలకు అనుగుణంగా ప్రభుత్వమే పండుగలను నిర్వహించిన ఘనత దేశంలో కెసిఆర్ ప్రభుత్వానిది మాత్రమేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో కన్నుల పండుగగా సాగుతున్న బొడ్రాయి, సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి వార్ల, అంకమ్మ, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన పాల్గొని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు సుంకర అజయ్‌కుమార్, ఎంపిపి కవితారెడ్డి, కౌన్సిలర్



కందుల చంద్రశేఖర్, నాయకులు వంటిపులి శ్రీనివాస్, ఖదీర్, రహీం, నిజాం, నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*నడిగూడెం, ఆగస్టు 31 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న అక్కా చెల్లెళ్లు తమ సోదరుల ఇళ్లకు చేరుకుని రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీ ్వట్లు పంపిణీ చేశారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల సోదరభావానికి నిదర్శనంగా ప్రతీకగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్లు తమ సోదరులను ఆశీర్వదించారు. సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు. బృందావనపురం, వేణుగోపాలపురం, రామాపురం, రత్నవరం, చాకిరాల, శ్రీరంగాపురం, తెల్లబెల్లి తదితర గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. కొత ్త దుస్తులను ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రక్షాబంధన్ అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

*నడిగూడెం, ఆగస్టు 31 ప్రభాతవార్త*

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని సెప్టెంబర్ 1న హైద్రాబాద్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) ఆధ ్వర్య ంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయా లని సంఘ నాయకులు కోరారు. వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఈ పోరాట కమిటీలో చేరి సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తున్నాయి. పిఆర్‌సి కమిటీ వేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 317 జీవో భాదితు లకు న్యాయం చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని, పండిట్, పిఇటిలకు పదోన్నతులు కల్పించాలని, జూలై 1 నుండి ఐఆర్ మంజూరు చేయాలని తదితర సమస్యల పరిష్కారానికై జరపతలపెట్టిన మహాధర్నాకు ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పోరాట సమితి నాయకులు తెలిపారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*మునగాల, ఆగస్టు 31 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మునగాల చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న అక్కా చెల్లెళ్లు తమ సోదరుల ఇళ్లకు చేరుకుని రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీ ్వట్లు పంపిణీ చేశారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల సోదరభావానికి నిదర్శనంగా ప్రతీకగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్లు తమ సోదరులను ఆశీర్వదించారు. సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యా లతో ఉండాలని దీవించారు. కొత ్త దుస్తులను ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రక్షాబంధన్ అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకే వేదికపై తల్లీ కూతుళ్లకు సన్మానం

*మునగాల, ఆగస్టు 31 ప్రభాతవార్త*



ఒకే వేదికపై తల్లీ కూతుళ్లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించిన సంఘటనతో ఆ తల్లీ కూతుళ్ల ఆనందానికి అవధులు లేకుండా పోయిన సంఘటన మ ంగళవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కలకోవ ఉన్నత పాఠశాలలో పిఇటిగా విధులు నిర్వహిస్తున్న జిల్లా కేంద్రానికి చెందిన చిత్తలూరి సునీత, తన కుమార్తె చిత్తలూరి ప్రశంసరాజు జాతీయ అథ్లెట్‌గా రాణిస్తూ హైద్రాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ ఇండియా కోచ్ దగ్గర శిక్షణ తీసుకుంటూ నూతనకల్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. తల్లి జాతీయ కబడ్ ్డ ప్లేయర్, కూతురు జాతీయ స్థాయి అథ్లెట్ కావడంతో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తల్లీ కూతుళ్లను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావులు ఘనంగా సన్మానించారు.

## కోదాడ వార్త



## హామీని నిలుపుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

*అనంతగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త*



మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ కోదండరామచంద్రస్వామి దేవాలయానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావరెడ్డి 1000 సిమెంట్ బస్తాలను అందజేసి గతంలో ఇచ్చిన హామీని నిలుపుకున్నారు. గురువారం సిమెంట్ బస్తాలను గ్రామస్తులకు అందజేశారు. అదే విధంగా టిపిపిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి రూ. 25 వేలను తన వంతుగా దేవాలయ నిర్మాణానికి కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*అనంతగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న అక్కా చెల్లెళ్లు తమ సోదరుల ఇళ్లకు చేరుకుని రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీ ్వట్లు పంపిణీ చేశారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల సోదరభావానికి నిదర్శనంగా ప్రతీకగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్లు తమ సోదరులను ఆశీర్వదించారు. సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు. కొత ్త దుస్తులను ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రక్షాబంధన్ అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు పెన్షన్ విద్రోహ దినం

*కోదాడ రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*

సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు తెలియజేశారు. జాక్టో పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో మద్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు మెమొరాండాలు ఇవ్వాలని కోరారు. పెన్షన్ పొందడం అనేది ప్రతి ఉద్యోగి హక్కు అని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నారని, మన రాష్ట్రంలో రూడా పాత పెన్షన్ విధానానికి అనుగుణంగా నిర్ణయం తీసుకుని ఫ్రెండ్లీ ప్రభుత్వంగా నిరూపించుకోవాలన్నారు.

## ఘనంగా సామూహిక యజ్ఞోపవీత ధారణ మహోత్సవం

**కాగజ్‌నగర్ టౌన్, (ప్రభాతవార్త :**

పట్టణ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఓల్డ్ కాలనీలోని శ్రీ ఉమా మహేశ్వర మార్కండేయ దేవాలయంలో సామూహిక యజ్ఞోపవీత ధారణ మహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున పద్మశాలీ కులబాంధవులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమం, అభిషేకమం మరియు గాయత్రి యజ్ఞం నిర్వహించి సామూహిక యజ్ఞోపవీత ధారణ చేసుకున్నారు. అనంతరం మహిళా మణుల ఆధ్వర్యంలో కులబాంధవులందరికి రాఖీ కట్టి రక్ష బంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నట్లు కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంగం అధ్యక్షులు దాసరి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గడదాసు నారాయణ, ఉపాధ్యాక్షులు వంకరి రవికుమార్, వడాల రాజయ్య, పొట్లబత్తిని సదానందం, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, బంక వీరయ్య, గాదె వెంకటయ్య, సంయుక్త కార్యదర్శులు బొల్లు చంద్రమౌళి దంపతులు, అర్చకులు కరుణాకర్ (కన్నయ్య), పరికిపండ్ల హరినాథ్, పద్మశాలీ కులబాంధవులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

**కాగజ్‌నగర్, (ప్రభాతవార్త :**



అక్క తమ్ముడు అన్న చెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో రాఖీ పండుగ సందర్భంగా మహిళలు చిన్నారులకు ఎమ్మెల్యేకు రాఖీలను కట్టారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ సోదరులు క్షేమంగా ఉండాలని అక్క చెల్లెళ్లు రాఖీ కట్టి ప్రేమ అప్యాయతను చాటుకుంటారని సోదరీమణులకు అండగా ఉంటామని అన్నదమ్ములు భరోసా ఇచ్చే పండుగ రక్షాబంధన్ అని అన్నారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయినిలు ఎమ్మెల్యేను కలిసి రాఖీలు కట్టారు. సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ టికెట్ వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు ఉపాధ్యాయినిలకు చీరలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో జీవో 317 బాధిత ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా రక్షాబంధన్

**కాగజ్‌నగర్ రూరల్, (ప్రభాతవార్త :**



శ్రీ సరస్వతి శిశుమందిర్ ద్వారకానగర్ కాగజ్‌నగర్ పాఠశాలలో గురువారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా సోదరీ సోదరీమనుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండగ మరియు చరిత్రలో వమావిష్ణువు, రాణి కర్ణావతి,అలగ్జాండర్ కథల ద్వారా కార్యక్రమ విశిష్టతను ప్రధానార్యులు భవాని తెలియజేశారు. అనంతరం చిన్నారులు నేను నీరు రక్ష నీవు నాకు రక్ష మనమంతా మనమంతా దేశానికి రక్ష అంటూ రక్ష మంత్రం, పఠిస్తూ ఒకరికొకరు రక్షాధారణ గావించారు. విద్యార్థులు రాఖీ ఆకారంలో నిలబడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డాక్టర్ దామోదర్‌రావు, సంఘ కార్యకర్త మొర్ల సత్యనారాయణ, ఆచార్య బృందం పాల్గొన్నారు.

## స్టడి సర్కిల్‌తో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్, (ప్రభాతవార్త :**



కుమ్రం భీం స్టడి సర్కిల్ పేరుతో ఆదివాసీలకు అందిస్తున్న ఉచిత కోచింగ్‌తో గిరిజన విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక స్టడి సర్కిల్‌లో శిక్షణ పొంది ఎన్ఎస్సీజీగా ఉద్యోగం పొందిన రెబ్బెన మండలం దుగ్గగూడకు చెందిన మడావి రంగును నిర్వాహకులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆదివాసీలు నేటికి సరైన శిక్షణ అందక ఉద్యోగాలు సాధించడంలో వెనుకబడి ఉన్నారని అన్నారు. వారి నైపుణ్యాభివృద్ధి కోసం స్టడి సర్కిల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిలో శిక్షణ పొందిన విద్యార్థులు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందన్నారు. స్టడి సర్కిల్ అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టడి సర్కిల్ నిర్వాహకులు కాంపెల్లి ఊషన్న, రాజశేఖర్,యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఇందురావు, సర్పంచ్‌లు రూపదేవ్, నాగోరావు, శేఖర్, పాల్గొన్నారు.

## అనుబంధానికి రక్ష రాఖీ...

**...కాగజ్‌నగర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**

**కాగజ్‌నగర్ రూరల్, (ప్రభాతవార్త :**



భారతీయ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకలను కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా గురువారం రక్షా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అక్కా చెల్లెలు, అన్నదమ్ముళ్ల ప్రేమాను రాగాలకు ప్రతీకగా నిలిచి వారి మధ్య బంధం కలకాలం నిల బడాలనే ఈ పండుగను జరుపుకుంటారు. అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి అనురాగాన్ని చాటుకున్నారు. ఆడపడుచులు పుట్టించికి చేరుకుని తమ సోదరులకు ప్రేమతో, కలకాలం సతోషంగా ఉడాలని జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. తమ సోదరుడు ఎప్పుడూ ఉన్నత స్థితిలో ఉండాలని సోదరీమణులు దీవిస్తే... తమ అక్కాచెల్లెళ్లకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నదమ్ములు అభయ మిచ్చి నూతన వస్త్రాలు, బహుమతులను కానుకగా అందజేశారు. అనంతరం ఒకరికొకరు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా మార్కెట్‌లోని స్వీట్లు, రాఖీ దుకాణాలు జనంతో కిటకిట లాడాయి. రాఖీ పండుగను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లోని ఆల యాల్లో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు.

## సిరిసిల్ల మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘన సత్కారం

**తంగళ్లపల్లి, (ప్రభాతవార్త :**



సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియా కమైన పూసపల్లి సరస్వతి, వైస్ చైర్మన్ బండారి శ్యాం ప్రసాద్, డైరెక్టర్లు బైరి రమేష్, వంగ తిరుపతిరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, కంది భాస్కర్‌రెడ్డిలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు అక్కనపెల్లి కృష్ణభగవాన్, నేరెళ్ల అనిల్‌గౌడ్, అంకారపు మహేందర్ తదితరులు ఉన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కాగజ్‌నగర్ రూరల్, (ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా గురువారం రాఖీ పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందడి గ్రామాల్లో నెలకొంది. అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి పండుగ శుభాకాక్షలు తెలుపుకున్నారు. అదే విధంగా మండలంలోని ఆయా పాఠశాలల్లో, గురుకుల పాఠశాలల్లో, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు రక్షగా ఉంటూ దేశానికి రక్షగా ఉండాలని పలువురు తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఒకొరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఆయా కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

**చింతలమానేపల్లి, (ప్రభాతవార్త :**



చింతలమానేపల్లి మండలంలోని గంగాపూర్ గ్రామంలో పురుగుల మందు తాగి గురువారం ఓ యువతి ఆత్మత్యకు పాల్పడింది. గంగాపూర్ గ్రామానికి చెందిన దందెర సుప్రియ (18) అనే యువతి ఇంట్లో తల్లి తండ్రి లేని సమయంలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని పురుగు మందు సేవించి అపస్మారక స్థితిలో వెళ్లింది. కాగా వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చి గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్థుల సహాయంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందింది. తండ్రి దందెర వెంకన్న ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన ఎల్కరి అంజన్న అనే యువకుడు తన కూతురుని వాట్సాప్‌లో ఎస్ఎంఎస్‌లు పెడుతూ వేధించడంతో ఆత్మహత్యకు పాల్పడిందని అదే విధంగా సహకరించిన రౌతు ఆశన్న, జెల్ల నానిలపై చర్యలు తీసుకోవాలని తండ్రి దందెర వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా రాఖీ పూర్ణిమ వేడుకలు

**వేములవాడటౌన్, (ప్రభాతవార్త :**



వేములవాడ పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్‌లో రాఖీ పూర్ణిమ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీలు విద్యార్థులకు ఒకరికొకరు రాఖీలు కట్టి సోదరభావం చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి మోటూరి మధు మాట్లాడుతూ దేశంలో పుట్టిన ప్రతిఒక్కరూ తోటివారి పట్ల ఎల్లవేళలా సోదరభావం కలిగి ఉండాలని, మనం ఒకరికొకరం రక్షగా ఉంటూ దేశాన్ని ధర్మానికి రక్షగా ఉండాలన్నారు. అనంతరం ప్రధానాచార్యులు రక్షాబంధనం శ్లోకం చదవగా విద్యార్థినీ విద్యార్థులు మాతాజీలు ఆచార్యులు అనుసరిస్తూ ఒకరికొకరు రాఖీ కట్టారు. తదనంతరం మాతాజీలు విద్యార్థులు వివిధ బృందాలుగా వెళ్లి పాఠశాల పోషకులు గ్రామాల్లోని ప్రజలకు రాఖీలు కట్టి రక్షాబంధన్ విశిష్టతను చాటారు.

# టిఎన్‌జివో భవనంలో ఘనంగా రాఖీ వేడుకలు

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 31 ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలోని టిఎన్‌జివోస్ భవన్‌లో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ మహిళ నాయకులు మహిళ ఉదో ్యగులు సోదర సోదరీభావాన్ని ప్రకటిస్తూ అత్యంత వైభవంగా రాఖీ పౌర్ణమి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళ ఉద్యోగులందరు తమ సోదరులుగా యూనియన్ నాయకులను భావిస్తూ రాఖీలు కట్టి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ యూనియన్‌లో మహిళ ఉద్యోగులందరినీ తమ సొంత చెల్లెళ్లుగా, తోబుట్టువులుగా భావిస్తామని వారికి ఉద్యోగంలో గానీ, ఏ విధంగా చిన్నకష్టం వచ్చినా సొంత అన్నదమ్ముల్లాగా వారికి అండగా నిలుస్తామని, భవిష్యత్‌లో టిఎన్‌జివోస్ యూనియన్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా మహిళలే నాయకత్వం వహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి కాంచనపల్లి కిరణ్‌కుమార్, కోశాధికారి మేడి జయరావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వెల్లంకి మాధవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రమ్య/సుధ, వి.భాస్కర్, సాబేరా, సుల్తానా, జిల్లామహిళ కార్యదర్శి డి.లక్ష్మి, ఏఎన్ఎంల జిల్లా అధ్యక్షురాలు కె.నలిని, ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు కె.శైలజ, పిఆర్.ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఎంప్లాయిస్ అధ్యక్షులు ఎల్లయ్య, పశు



సంవర్ధకశాఖ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షురాలు డి.సుజాత, అటవీశాఖ ఎంప్లాయిస్ నాయకులు రఘువీర్ ప్రతాప్, వ్యవసాయశాఖ ఎంప్లాయిస్ నాయకులు బి.విజయభాస్కర్, ఐసిడిఎస్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సునీత, జిఎన్‌జివోస్‌జిల్లా నాయకులు అనురాధ, పద్మ, సువార్త, శిరీష, హేమలత, భాగ్యమ ్మ, సిరి, భాగ్యలక్ష్మి, వీరభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి సిఎం కృషి

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,31ఆగష్టు,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి విశేష కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో ముస్లీం మత పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ముస్లీంలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యంఅని అన్నారు. మసీదుల్లో దశాబ్దాలకు పైగా సేవలు అందిస్తున్న ఇమామ్‌లకు , మౌజమ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని అన్నారు అదేవిదంగా, నియోజక వర్గంలో రూ.1.50 కోట్లతో షాదిఖానాలు,మసీద్, కబరస్థాన్ ప్రహరీగోడ నిర్మాణాలకు నిధులు, ,అరబిక్ పాఠశాలలు ,మైనార్టీల చెక్కుల పంపిణి తదితర కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముక్తి



జవిద్ ఉషెన్, ముక్తి ఎర్రరాం,మౌలానా ఫరూక్, మౌలానా మజీద్‌షబ్, మౌలానా నజీర్, మౌలానా ఉమెర్, హఫీజ్, జాకిర్, అలిమ్, షబీర్, వైస్ చైర్మన్ రహత్ అలీ, తౌఫిక్ ఖాద్రి, ఇలియస్,జవిద్, ఉస్మాన్, జనీబాబా, ఇలియస్ పటేల్, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు

## ...బిల్యానాయక్

*దేవరకొండ,31ఆగష్టు,ప్రభాతవార్త:*



తోడబుట్టిన సోదర,సోదరీమణుల మద్య అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్(రాఖీ) పండుగ సందర్భంగా గురు వారం దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ టిపిసిసి సభ్యులు, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యనాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ బంధాలు, రక్త సంబంధాలలోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాలలోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందని బిల్యానాయక్ పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, జీవన తాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని బిల్యానాయక్ అన్నారు. రాఖీని రక్షబంధన్‌గా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని తెలిపారు. అన్నా తమ్ముళ్లకు రాకీ కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలవాలని అక్కాచెల్లెళ్లు ఆకాంక్షిస్తారని బిల్యానాయక్ పేర్కొన్నారు.

# ఎంపి కోమటిరెడ్డికి రాఖీ కట్టిన హర్షిణి చంద్రశేఖర్

*రామన్నపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త*



అన్నాచెల్లెళ్ల బంధానిరకి ప్రతిరూపమైన రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, ఎంపిటిసి వనం హర్షిణి చంద్రశేఖర్ గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కా ంగ్రెస్ అధికారంలోకి రావాలని, కోమటిరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆమె పేర్కొనా ్నరు

# కోట్ల కాంతయ్య మృతి బాధాకరం

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చందంపేట,31ఆగష్టు,ప్రభాతవార్త:*



నేరేడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన కోట్ల కాంతయ్య మృతి బాధాకరం అని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం నేరేడుగొమ్ము గ్రామంలో కాంతయ్య మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. కాంతయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.అయన వెంట జెడ్పీటిసి కేతావత్ బాలునాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య, పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, ఆరేకంటి రాములు,పల్స వెంకటయ్య, వాడిత్య బాలు, కేతావత్ రవీందర్చ లవుద్య రమేష్, ముక్కమల్ల సాయన్న, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.


# ఓటు నమోదు చేసుకోండి

## - తహసిల్దార్ కవిత

*గరిడేపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త*

కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు సెప్టెంబర్ 2,3తేదిలలో మండలంలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ కవిత గు రువారం విలేకరులకు తెలిపారు. ఈరెండు రోజులు మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లలో సంబంధిత బిఎల్‌వోలు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటరు జాబితాతో పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు కోసం స్థానిక పోలిం గ్ స్టేషన్ వద్ద బిఎల్‌వోలను కలిసి ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో తప్పులుంటే పరిశీలించి సవరణ చేసుకోవాలని తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నల్లగొండ వార్త



# జిల్లా బిజెపి కార్యాలయానికి తొలిసారిగా వచ్చిన రాజగోపాల్‌రెడ్డి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 31 ప్రభాతవార్త*



బిజెపిలో చేరిన తరువాత మొట్టమొదటిసారిగా జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయం లోకి మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అడుగుపెట్టారు. తొలిసారిగా జిల్లా పార్టీ కార్యాలయానికి వచ్చిన రాజగోపాల్‌రెడ్డికి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన ఉమ్మడి జిల్లా 12 నియోజకవర్గాల అసెంబ్లీ స్థాయి కోర్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో పాల్గొనడానికి మొదటిసారి నల్లగొండ పార్టీ కార్యాలయానికి ఆయన విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి తరుణ్‌చుగ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, మాజీ మంత్రి విజయరామారావు, గోలి మధుసూదన్‌రెడ్డి, కంకణాల శ్రీధర్‌రెడ్డి, గార్లపాటి జితే ంద్రకుమార్, అసెంబ్లీ స్థాయి కోర్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి భాద్యులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షా బంధన వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలంలో గురువారం రక్షా బంధన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి నారాయణపురం జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్ ఆధ్వర్యంలో మహిళా ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఉషా, విజయలక్ష్మి, పద్మ, లింగమ్మ తదితరులున్నారు.

# బాలు నాయక్‌కు రాఖీ కట్టిన మైనంపల్లి ఎంపిటిసి

*దేవరకొండ,31ఆగష్టు,ప్రభాతవార్త:*



రాఖీ పండుగ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి , దేవరకొండ మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కు దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ గురువారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, బాబురామ్,మకట్‌లాల్, తదితరులు ఉన్నారు.

# సోదరబంధానికి ప్రతీక రక్షాబంధన్

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త*

సోదరుల రక్షణకు సోదరీమణులు ఏర్పాటు చేసే రక్షబంధన వేడుకలను శ్రావణ పౌర్ణమి రాఖీ పౌర్ణమి వేడుకలను గురువారం మండలమంతటా ఘనంగా నిర్వహించుకున్నారు.తమ సోదరులకు రాఖీ కట్టడానికి దూర ప్రాంతాలనుండి అక్కా చెల్లెళ్ళ రాక పోకలతో అన్ని గ్రామాలలో కూడా కోలాహలంగా పండగ వాతావరణం సంతరించుకుంది.ప్రత్యేక టిక్కెట్టులు పెట్టి ప్రయాణీకులకు సేవలందించడంతో ఆర్‌టిసి బస్సులు కూడా కళకళ లాడాయి. తోడబుట్టిన సోదరులకే కాక ప్రేమ ఆప్యాయతలతో దగ్గరయిన సోదర సమానులందరికీ రక్షలు కట్టి తమ ప్రేమను చాటుకున్నారు



ఆడపిల్లలు. పిల్లలు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుని ఆనందోత్సాహాలతో గడిపారు. సోదరులు అందించిన కానుకలతో సంతోషాలను పంచు కున్నారు. తమ సోదరులు ఎటువంటి విపత్తులు ఎదురుకోకుండా భగవంతుడు వారికి రక్ష కల్పించాలనే కోరికతో కట్టే రక్షలే రాఖీలని తమ తోబుట్టువులకు మంచి జరగాలని సోదరీమణులు కోరుకున్నారు.




## ఘనంగా రామలింగేశ్వరుని కళ్యాణోత్సవము

*నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త*



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెల పౌర్ణమి తిథి రోజు నిర్వహించే మాస కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారి మహా మండపం లో గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వధూవరులగా వేంచేయింపజేసి కళ్యాణోత్సవ ఘట్టాలను భక్తులకు వివరింపచేస్తూ మాసకళ్యాణంను నిర్వహించారు.ప్రతి నెల అమావాస్య ప్రత్యేక పూజలతో పాటు పౌర్ణమి రోజున మాస కళ్యాణోత్సవాలను ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తారు.స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.

## కామ్రేడ్ సత్తిరెడ్డి మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త*



సీనియర్ సిపిఎం నాయకులు గత 15 ఏళ్ళుగా మండల వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించి గ్రామ మాజి సర్పంచ్‌గా పేద ప్రజలకు, అణగారిన వర్గాల కోసం తీవ్రంగా కృషి చేసిన కామ్రేడ్ సామ సత్తిరెడ్డి అకాల మరణం చెందడంతో ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు సిపిఎం నాయకులు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, పార్టీ మాజి కార్యదర్శి గాలి నర్సింహ్మా, సిఐటియు జిల్లా నాయకులు చింతపల్లి బయ్యన్న, మండల కమిటి సభ్యులు దండు నాగరాజు, పల్ల అశోక్, మాజి సర్పంచ్ మర్రి రామలింగం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రేగట్టె

*నార్కట్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త*

రాఖీ పండుగ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డికి రాఖీ కట్టి తమ సోదర ప్రేమను చాటుకున్నారు నకిరేకల్ జడ్‌పిటిసి మాధ ధనలక్ష్మి నగేష్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన ఆమెను ఆశీర్వదించడంతో పాటు జిల్లాలోని మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యే చిరుమర్తికి రాఖీ కట్టిన సర్పంచ్ రత్నం పుష్పమ్మ


*చిట్యాల రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*



అన్నాచెల్లెళ్ల బంధానిరకి ప్రతిరూపమైన రాఖీ పౌర్ణమి వేడుకలను చిట్యాల మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. అక్కా చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చిట్యాల మండలం గు ండ్రాంపల్లి గ్రామ సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కెట్‌పల్లి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నుల పండుగగా మద్దెలమ్మ దేవాలయ బోనాల మహోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ మరుద్వతి మద్దెలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం సందర్భంగా గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. మార్కండేయ దేవసాథనం నుంచి ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను ఊరుగింపుగా బయలుదేరి గ్రామ దేవతల అయిన బొడ్రాయికి చేరుకుని అక్కడి నుంచి రామాలయం మీదుగా శ్రీ మద్దెలమ్మ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక వేషదారణలో జోగినీ సుదాస్వామికళా నృత్యాలతో ఊరుగింపు కన్నుల పండుగగా సాగింది. ఉత్సవాలకు ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంలు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో కౌన్సిలర్ బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, గోశిక కరుణాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు గోశిక స్వామి, ఉపాధ్యక్షులు గుర్రం నర్సింహా, కార్యదర్శి గుర్రం రవీందర్, సహాయ కార్యదర్శి గంజి రామచంద్రం, కోశాధికారి జెల్లా నర్సింహా, సభ్యులు బాల్యం చంద్రయ్య, వనం రాజు, గోశిక రాజేంందర్, నల్ల రమేష్, కోడి వనిత, వనం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## జహీరాబేగం మృతికి మండలి చైర్మన్ గుత్తా నివాళి

*చిట్యాల రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన మహ్మద్ రహీం తల్లి జహేరాబేగం అనారోగ్యంతో మృతి చెందింది. తన చిన్ననాటి మిత్రుని తల్లి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ శాసనమ ండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆ గ్రామంలోని రహీం ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి శ్రద్దాంజలి ఘటించారు. మృతుని కుమారుడు రహీంను పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట పోలగోని స్వామి, ఉయ్యాల నరేష్‌గౌడ్, నవీన్, అయితరాజు నర్సింహా, మర్రి రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ దేవస్థాపకంలో ప్రత్యేక పూజలు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంలోని శ్రీశ్రీశ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో గురువారం రాఖీ పౌర్ణమి సందర్భంగా యజ్ఞం నిర్వహించారు. అనంతరం సామూహిక యజ్ఞోపదారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవస్థాన కమిటీ అధ్యక్షులు సూరెపల్లి కుచేలు, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, కార్యదర్శి గుర్రం వెంకటేశం, ఎలె నర్సింహా, చిలుకూరి అంజయ్య, మాకం యాదగిరి, చెరిపల్లి లక్ష్మయ్య, సోలాపురం వెంకటేవం, ఎలె ఉమాశంకర్, మిర్యాల రాజరత్నం, దోర్నాల అంజయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు సూరెపల్లి జనార్ధన్, జవహార్, చెరిపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘన సత్కారం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియామకమైన పూసపల్లి సరస్వతి, వైస్ చైర్మన్ బండారి శ్యాం ప్రసాద్, డైరెక్టర్లు బైరి రమేష్, వంగ తిరుపతిరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, కంది భాస్కం రెడ్డిలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు అక్కనపెల్లి కృష్ణభగవాన్, నేరెళ్ల అనిల్‌గౌడ్, అంకారపు మహేందర్ తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ సారధ్యంలో ప్రజాభిప్రాయసేకరణ సభలు




సభలలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకటరావు



సభలలో మాట్లాడుతున్న పరిశ్రమ జీఎం రామమోహన్‌రావు

## - మై హోం విస్తరణకు సంపూర్ణ మద్దతు తెలిపిన సభలు

**మేళ్ళచెరువు/ మఠంపల్లి ఆగస్ట్ 31 ప్రభాతవార్త :** స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ మైన్స్ ప్రాంగణంలో గురువారం జిల్లా కలెక్టర్ వె ంకటరావు అధ్యక్షతన మూడు దఫాలుగా మూడు రకాల విస్తరణ అనుమతులపై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం నల్లగొండశాఖ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సభలు జరిగాయి. మై హోం పరిశ్రమ విస్తరణ గురించి మఠంపల్లి మండలం చౌటపల్లి మైనింగ్ స్టోన్ 2.72 ఎంటిపిఏ నుండి 5.0 ఎంటిపిఏకు పెంచేందుకు చౌటపల్లి లైమ్‌స్టోన్ మైన్స్‌లో 282.247 హెక్టార్ల మైనింగ్‌కు 217 ఎంటిపిఏ 182 ఎంటిపిఏను పర్యావరణ క్లియరెన్స్‌లను క్రమబద్దీకరించడానికి మై హోం ఇండస్ట్రీయస్ క్లింకర్ ఉత్పత్తిని 3.5 ఎంపిటిపిఏ నుంచి 7.0 ఎంటిపిఏకు సిమెంట్ 3.90 ఎంటిపిఏ నుండి 6.40 ఎంటిపిఏకి విస్తరించేందుకు ఉత్పత్తులను పెంచుకునేందుకు, మైన్స్ విస్తరణకు నూతనంగా నిర్మాణం చేసే యూనిట్ 4 పరిశ్రమకు ప్రజాభిప్రాయ సేకరణ సభలలో పాల్గొన్న సుమారు 2వేల మంది ఈ ప్రాంత ప్రజలు సంపూర్ణ మద్దతు పలికారు. పరిశ్రమ అభివృద్ధికి, మైన్స్ విస్తరణకు మద్దతు తెలియజేస్తున్నట్లుగా ముక్తకంఠంతో హామీ ఇచ్చారు. ప్రజాభిప్రాయ సేకరణ సభలలో మేళ్లచెరువు, మఠంపల్లి మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ఎన్‌జివోలు, వివిధ వర్గాలకు, అన్ని పార్టీలకు చెందిన ముఖ్యులు 86 మంది ప్రసంగించి మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ విస్తరణకు, ఉత్పత్తులు పెంచేందుకు, 4వ యూనిట్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సుమారు 26 సంవత్సరాల నుంచి గ్రామాల అభివృద్ధికి, దేవాలయాల, పాఠశాలల అభివృద్ధికి హై హోం అందిస్తున్న అనేక విధాల సహాయ సహకారములను ముఖ్యులంతా తమ మాటలలో వివరించారు. మై హోం యాజమాన్యంను అభినందించారు. 4వ యూనిట్ ఉత్పత్తి ప్రారంభ సమయంలో నూతనంగా నియామకం చేసే ఉద్యోగములన్నీ స్థానిక నిరుద్యోగ యువకులకు ఇవ్వాలని, గ్రామాల అభివృద్ధికి, విద్య, వైద్యం అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధికి, పరిశ్రమ యాజమాన్యం ఇంకా పూర్తిస్థాయిలో సహాయ సహకారములు అందించాలని ముఖ్యులంతా కోరారు.

### మై హోంను అభినందించిన జిల్లా కలెక్టర్ వెంకటరావు..

సభలలో మాట్లాడిన ప్రజా ప్రతినిధులంతా గ్రామాల అభివృద్ధికి, దేవాలయాల అభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి మై హోం పరిశ్రమ యజమాన్యం అనేక విధాలుగా సంపూర్ణ సహాయ సహకారములు అందించారు అని ప్రజా ప్రతినిధులు వివరిస్తున్న తీరును చూసి కలెక్టర్ సంతోషించి మై హోం యజమాన ్యంను అభినందించారు. ప్రజా ప్రతినిధులు కోరిన విధంగా రాబోయే రోజుల్లో గ్రామాల అభివృద్ధికి, విద్య, వైద్యం అభివృద్ధికి మై హోం ఇంకా అధిక మొత్తంలో సహకరించాలని, పరిశ్రమ అభివృద్ధితోపాటు గ్రామాలు అభివృద్ధి చెందాలని కలెక్టర్ కోరారు. భారీ సంఖ్యలో పరిశ్రమ ఆవరణలో, గ్రామాలలో మొక్కలు నాటి శ్రద్దగా చెట్లను పెంచేందుకు మై హోం అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

### గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తాం..
### - జీఎం మునగాల రామమోహన్‌రావు

మేళ్ళచెరువుతోపాటు ఈ ప్రాంత గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని పరిశ్రమ అడి ్మనిస్ట్రేషన్ కమర్షియల్ జన రల్ మేనేజర్ మునగాల రామమోహన్‌రావు హామీ ఇచ్చారు. నూతన ఉద్యోగ నియామకాలలో స్థానిక నిరుదో ్యగులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మొక్కలు నాటి చెట్లను పెంచేందుకు ప్రతినిత్యం శ్రద్ధ తీసుకుంటా మన్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులను, ప్రజలను ప్రతినిత్యం, ఎల్లవేళలా గౌరవిస్తామని, సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సభలలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి పి.సురేష్‌బాబు, హుజూర్‌నగర్ ఆర్‌డివో జగదీశ్వర్‌రెడ్డి, డాక్టర్ పురుషోత్తం రెడ్డి, డాక్టర్ ఎం.రామకృష్ణ, కోదాడ డీఎస్పీ ప్రకాశ్‌యాదవ్, రామ ృష్ణారెడ్డి, సురేష్‌యా దవ్, పరిశ్రమ అధికారులు శ్రీనివాసరావు, జగన్నాధరావు, డాక్టర్ నాగేశ్వరరావు, సుధాకర్‌రావు, సంజీవరావు, ప్రభాకర్‌రావు, వెంకటరావు, ప్రజా ప్రతి నిధులు పందిళ్లపల్లి శంకరరెడ్డి, కొట్టె పద్మసైదేశ్వర రావు, పార్వతి కొండానాయక్, చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, జగన్‌నాయక్, జి.కృష్ణవేణి, మన్నెం శ్రీనివాసరెడ్డి, సోమనబోయిన సునిత, అమరనాయిన కొండల్‌రావు, బేత వీరనాగిరెడ్డి, అన్నెపంగు శంభయ్య, బండారుపల్లి రామకృష్ణ, సాముల శివారెడ్డి, అబ్బాస్, నాగసేనారెడ్డి, నాగిరెడ్డి, ములకలపల్లి రాములు, వట్టెపు సైదులు, హరి లక్ష్మణ్‌కుమార్, యరగాని నాగన్నగౌడ్, అశోక్, శిరీష, పాలేటి రామా రావు, నాగసాంబయ్య, బ్రహ ్మరెడ్డి, భద్రారెడ్డి, చెన్నారావు, సైదులు, రాజు, వెంకటరెడ్డి, రవి, మోహనరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల ముఖ్య నాయకులు, ఎన్‌జివోలు, వివిధ హోదాలకు చెందిన మేధావులు, పలు శాఖల అధికారులు, భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్‌ఎస్‌కు బి టీమ్




**నల్లగొండ అర్బన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**


తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార బిఆర్‌ఎస్‌కు బి టీమ్‌గా వ్యవహరిస్తుందని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి తరుణ్ చుగ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కోర్ కమిటీ సమావేశ ంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బిజెపిని అధికారంలోకి కూర్చోబెట్టేందుకు తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఓటు వేయడానికి సిద్దమయ్యారని, రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ విపక్షంలోనే కూర్చోబోతున్నాయని స్పష్టం చేశారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కెసిఆర్ కుటుంబ పాలనను గద్దె దించాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితోనే సాధ్యమన్నారు. మోదీ, అమిత్‌షా నాయకత ్వంలో మళ్లీ ప్రజాస్వామ్యాన్ని కాపాడి నీతివంతమైన పాలన అందించాలని తెలంగాణ ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. బిజెపిని చూస్తే బిఆర్‌ఎస్ నాయకులకు వణుకు పుడుతుందన్నారు. దేశ అభివృద్ధి, సమ గ్రత, రక్షణ మోదీ, అమిత్‌షా నాయకత్వంలోనే సాధ్యమనా ్నరు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజెపిని బలోనపేతం చేసి రానున్న ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. అవినీతికి పాల్పడిన మనీష్ సిసోడియా జైలు పాలయ్యాడన్నారు. తప్పు చేసింది ఎవరైనా జైలుకు వెళ్లక తప్పదన్నారు. ఈ విషయంలో కెసిఆర్‌కు మినహాయింపు లేదన్నారు. కెసిఆర్ చేసిన అవినీతిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# కులవృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి
....ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ,31ఆగష్టు,ప్రభాతవార్త :** కులవృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో రూ.5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పూసల సంఘం భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూసలవారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వారికి అండగా ఉంటామని,వారు ఆర్థికంగా ఎదగాలని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు దేవరకొండ నియోజకవర్గ పూసలి సంఘం వారు మద్దతు తెలిపి,కారు గుర్తుకు ఓటువేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం మహిళలు ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు రాఖీ కట్టారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ అల్లంపల్లి నర్సి ంహ, వైస్ చైర్మన్ రహత్‌అలీ, జెడ్పీటిసి కేతావత్ బాలు, స్థానిక కౌన్సి లర్ చిత్రం ప్రదీప్, పొన్నబోయిన సైదులు, మహ్మద్ రైస్,చెన్నయ్య పూసలి సంఘం రాష్ట్ర నాయకులు నూతనగంటి పురుషోత్తం ఎంపిటిసి నూతనగంటి సైదమ్మ, రఘు,పోద్దిల శ్రీను, నూతనగంటి గోపాల్, జింకల లింగయన, ఉప్పల శ్రీనివాస్, బొడ్డుపల్లి కృష్ణ,పొట్ట మధు,పూసలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



### గులాబి జెండాయే అందరికి అండ
### ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చందంపేట,31ఆగష్టు,ప్రభాతవార్త:** గులాబి జెండాయే అందరికి అండఅని, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పోలేపల్లి గేట్ వద్ద చందంపేట మండలం పోలేపల్లి గ్రామం కట్రవత్ తండా,మనవత్ తండా,బండమీది తండా, బంజారా తండా, వెంకట్ తండాలలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన గురువారం 300మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు.వారికి ఆయన గులాబి కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంతోపాటు రాష్ట్రంల్లో గత 9ఏండ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. కొత్తపాత అని తేడాలేకుండా అందరినీ సమానంగా చూసే పార్టీ ఒక్క బిఆర్‌ఎస్ మాత్రమే అన్నారు. అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణలో ప్రతి గ్రామం ఆదర్శంగా మారిందన్నారు. రైతుబంధు,రైతుబీమా, 24గంటల ఉచిత విద్యుత్‌వంటి విప్లవాత్మక పథకాలు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయ్య, సర్పంచులఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, రైతుబందు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి రమావత్ మోహన్ కృష్ణ,గోసుల అనంతగిరి,నగిళ్ల మహేష్,గోసుల అనంతగిరి, నగిళ్ల మహేష్,కేతావత్ శంకర్ నాయక్, మాధవరం శంకర్ నాయక్, గంగిడి కొండల్‌రెడ్డి, జక్కుల మున్నయ్య,బలవద్ది రాజ్, హరిలాల్ ,శోభన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కల నెరవేర్చిన తనయుడు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామం ప్రస్తుతం యాదగిరిగుట్ట బీసీ కాలనీలో నివాసం ఉంటున్న పల్లెపాటి మాదయ్య కుటుంబానికి చెందిన పల్లెపాటి శ్రీనివాస్ శశికళ ముదిరాజు దంపతుల కుమారుడు డాక్టర్ పల్లెపాటి శివకుమార్ ముదిరాజ్ సైన్స్ కాలేజీలో ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదువుతూ పట్టుదలతో ఎంబీబీఎస్ చదివి ఉత్తీర్ణత పొంది పట్టా తీసుకోవడంతో ఆ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు. తమ కుమారుడు తమ కోరికను నెరవేర్చాడని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే పల్లెపాటి వారి కుటుంబంలో డాక్టర్ శివకుమార్ తాత అయినటువంటి పల్లెపాటి బాలకృష్ణ మొదట గ్రామీణ వైద్యుడిగా సేవలందిస్తూ వచ్చాడు. తదుపరి బాలకృష్ణ కుమారుడు సుమారు 30 సంవత్సరాలు సేవలు అందిస్తూ వచ్చారు. అయితే ఆ కుటుంబ సభ్యులందరికీ కోరిక తమ కుటుంబంలో ఒక ఉన్నత స్థాయిలో చదువులు చదివిన డాక్టర్ కావాలని కోరిక,ఆ కోరికను తన కుమారుడైనటువంటి శివకుమార్ ముదిరాజ్‌కు తల్లి దండ్రులు ఆ కుటుంబ సభ్యుల కోరికను చెప్పడంతో అదే బాధ్యతగా తీసుకున్న కుమారుడు శివకుమార్ కష్టపడి చదివి మొత్తానికి ఎంబీబీఎస్ పట్టా



తీసుకోవడం ఆ కుటుంబ సభ్యులందరికీ కోరిక నెరవేరిందని భావిస్తూ తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు పల్లెపాటి రాజమ్మ, ఎల్లం ఆంజనేయులు, యాదమ్మ,పల్లెపాటి భాస్కర్, స్వప్న,లేఖ్య అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# బీసీ బంధు బిఆర్ఎస్ కార్యకర్తలకేనా



**తుర్కపల్లి ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పథకమా అని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ప్రశ్నించారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అనేక గ్రామాల్లో ప్రభుత్వం నుండి నెల నెలా వేతనాల రూపంలో కమీషన్ల పద్ధతిలో అప్రభుత్వానికి అనుసంధానంగా విధులు నిర్వర్తించే కుటుంబాలతో పాటు ఆర్థికంగా బలంగా ఉన్న ధనవంతులైన బూస్వాములకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ బందును ఇచ్చి, రేక్కాడితే గాని డొక్కాడని నిరుపేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా వెంటనే స్పందించి అనర్హులను గుర్తించి అర్హులైన నిరుపేదలకు పతకం వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన బీసీ బంధు లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి అశోక్, కొండ బాలకృష్ణ, యాదగిరి, వెంకట స్వామి, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా

## పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శానంపూడి



పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గరిడేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అంతరాయం లేకుండ గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా అందించేందుకు ఏర్పాటు చేసిన పవర్ ట్రాన్స్ ఫా ర్మర్‌ను హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి గురువారం ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటి పెంచడం ద్వారా సరఫరాలో అవాంతరాలను అధిగమించవచ్చని తెలిపారు. గతంలో ఉన్న 5ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్తగా 8ఎంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.దీనిని ఏర్పాటు చేయడం ద్వారా గరిడేపల్లి సబ్‌స్టేషన్ ద్వారా గతంలో కంటె మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ హుజుర్‌నగర్ డిఇ వెంకటకృష్ణయ్య, ఏడిఇ సక్రునాయక్, మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ కడియం వెం కటరెడ్డి, ఏఇ నగేష్, గరిడేపల్లి సర్పంచు త్రిపురం సీతారామిరెడ్డి, ఎంపిటిసి కడియం స వ్యప్న, ఉపసర్పంచు షేక్ సైదాబీ, లైన్ ఇన్‌స్పెక్టర్లు రంగారావు, జీవిరావు, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, వెంకన్న, పలువురు సర్పంచులు, నాయకులు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్రూం ఇండ్ల పంపిణిలో ఆందోళన



**చింతపల్లి, 31ఆగష్టు,ప్రభాతవార్త:** అర్హులకే డబల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని ప్రతిపక్ష నాయకులు, లబ్ధిదారులు డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు కేటాయించినవారి పేర్లను డ్రా తీస్తున్నారని ఆరోపిస్తూ చింతపల్లి మండల ఎంపిడివో కార్యాలయం ముందు గురువారం వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చేపట్టనున్న డబల్ బెడ్రూం ఇండ్ల పంపిణిలో అధికార బిఆర్ఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని విమర్శించారు. అర్హులైన నిరుపేదలకు అందకుండా అధికార పార్టీ నాయకులు చెప్పిన అనర్హుల పేర్లను డ్రాలో నమోదు చేస్తున్నారని,అధికార పార్టీ అండదండలతో పోలీసు బలగాలను ఏర్పాటు చేసి వారు కేటాయించిన పేర్లను గుట్టు చప్పుడు కాకుండా ఆర్డీవో సమక్షంలో ఎంపిడివో కార్యాలయంలో డ్రా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనర్హుల పేర్లను తొలగించకుండా పంపిణీ చేపట్టినా, అనర్హులకు కేటాయించినా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.అధికార పార్టీ నాయకులు అధికార దుర్వినియోగం చేస్తూ నిరుపేద ప్రజలను మోసం చేస్తున్నారని వాపోయారు.

# అన్నవరంలో పీఏ కుమారుడు వివాహా వేడుకల్లో పాల్గొన్న జానా దంపతులు

**హాలియా, ప్రభాతవార్త :** మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డికి చాలా కాలం పీఏగా పని చేసిన చెరుకూరి పట్టెన్నచౌదరి కుమారుడైన సిద్దార్థవీరాజిత వివాహా వేడుకలు అన్నవరం శ్రీసత్యనారాయణస్వామి సన్నిదిలో బుధవారం నిర్వహించారు. ఈవివాహా వేడుకలకు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సుమతి దంపతులు, మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌రావు కుమారుడు శివరాం పద్మప్రియ దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా గురువారం ఉదయం నూతన వధూవరులతో పాటు జానా దంపతులు కూడా శ్రీ సత్యనారాయణస్వామి వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాజమండ్రిలోని వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో చెరుకూరి సుబ్బారావు మనవడు నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, కోడెల కుమార్తె విజయలక్ష్మి, డాక్టర్ చెరుకూరి



వెంకటేశ్వర్‌రావు, కరటూరి నర్సింహా, బుజ్జి, చెరుకూరి కిరణ్, ఏసుబాబు, శ్రీనివాస్, ప్రసాద్, సుబ్రమణ్యం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి చెస్ సెలక్షన్స్



**సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర స్థాయి చెస్ సెలక్షన్స్ సెప్టెంబర్ 2, 3 తేదీలలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ తెలిపారు. గురువారం గండూరి కృపాకర్ నివాసంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పబ్లిక్ క్లబ్‌లో జరిగే అండర్ – 19 బాల బాలికల చెస్ పోటీలలో గెలుపొందిన వారిని గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో నేషనల్ సెలక్షన్స్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని తెలంగాణ రాష్ట్రంలోని చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెస్ పోటీల నిర్వహణలో సూర్యాపేట ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. ప్రతి నెల చెస్ పోటీలు నిర్వహించి క్రీడాకారుల్లోని సృజనాత్మకతను వెలికితీసి మేధాశక్తిని పె ంపొందించడానికి చెస్ పోటీలు ఎంత గానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్. సతీష్‌కుమార్, ఆంగోతు భావ్‌సింగ్, రాచకొండ శ్రీనివాస్, పిశిక వీరయ్య, బెజగం ఫణి, తేరట్‌పల్లి సతీష్, మిట్టపల్లి రమేష్, డాక్టర్ రమేష్‌నాయక్, ఎండి రఫీద్, జూలకంటి నాగరాజు, దాసరి రమేష్, మంచాల శ్రీనివాస్, కోమటి శేఖర్, మిట్టపల్లి శ్రీధర్, ఎండి ఇస్మాయిల్, నవీన్, కుక్కడపు భిక్షం, కొప్పు సందీప్, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు ధనియాకుల లక్ష్మమ్మ మృతి

**పెన్‌పహాడ్, ఆగస్టు 31 ప్రభాతవార్త**

సూర్యాపేట డివిజన్ కార్యదర్శి ధనియాకుల గురవయ్య సతీమణి ధనియాకుల లక్ష్మమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైద్రాబాద్‌లో గురువారం ఆసుపత్రిలో మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన భర్త అడుగు జాడల్లో నడిచి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి ఆమె ఎంతగానో కృషి చేశారన్నారు. గురవయ్యపై హత్యాయత్నం చేసిన సందర్భంగా అన్నారం గ్రామంలో కాంగ్రెస్ చేసిన దాడుల్లో భర్తతో పాటు లక్ష్మమ్మ అండగా ఉందన్నారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ



హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. నేడు ఆమె స్వగ్రామం నాగుల పాటి అన్నారంలో అంత్యక్రియలు నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయ కత్వం హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

# భగత్ గెలుపే మా లక్ష్యం

త్రిపురారం,31ఆగష్టు,ప్రభాతవార్త: నాగార్జున సాగర్ అభివృద్ధి ప్రధాత ,ప్రజల మనిషి ,యువ బిసినేత నోముల భగత్ విజయం కొరకు మేమంతా కృషి చేస్తామని బిసి సంఘం నాయకులు తెలిపారు.గురువారం స్థానిక ఫాంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి.నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి బిసి సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తక్షణమే స్పదించడంతోపాటు నియోజకవర్గంలో బిసిలకు సముచిత స్థాణం కల్పించిన నోముల నర్సింహయ్య వారసుడిగా, ప్రజా నాయకుడిగా ఎమ్మెల్యే భగత్ అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తీర్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృధిన ,సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో విశేష కృషి చేసిన భగత్‌ను రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుని కెసిఆర్‌కు



కానుకగా ఇస్తామన్నారు.అపోహలు నమ్మవద్దని,బిసిలమంతా భగత్ వెంటే ఉంటామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంచంద్రయ్య,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి,ఎంపిటిసి అంబటి రాము,సర్పంచులు చెవుల రామయ్య, చిమట మట్టయ్య, ఏఎంసి డైరెక్టర్ తిక్కనబోయిన నాగరాజు యాదవ్,నాయకులు మాద ధనలక్ష్మి, గుండెబోయిన వెంకన్న ,నాగరాజు,వెంకటేశ్వర్లు,గుండెబోయిన వెంకన్న,వెంకటేశ్వర్లు, లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.




# నిజాయితీ చాటుకున్న హోంగార్డ్ కిరణ్‌కుమార్

మిర్యాలగూడ క్రైం, ఆగష్టు 31 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ కోడిరెక్క కిరణ్‌కుమార్ నిజాయితీని చాటుకున్నాడు. గురువారం రోడ్డుపై మని పర్సు పడి ఉండడం చూసి అందులో రూ.37వేల నగదు, ఆధార్, క్రికెట్‌కార్డ్స్ ఉన్నాయి. పర్స్‌ని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుకు అందజేశారు. ఆధార్‌కార్డు ఆధారంగా బాధితుడు మిర్యాలగూడ పట్టణ శివారులోని రాంనగర్ బంధం నివాసి గుండా నవీన్‌గా గుర్తించారు. పోయిందనుకున్న నగదు పర్సు దొరకడం పట్ల బాధితుడు నవీన్ హోంగార్డ్ కిరణ్‌కుమార్‌కు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ వారు నిజాయితీకి మారు పేరు అని ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతున్నారని అనడానికి ఇలాంటి సంఘటనలే నిదర్శమన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎగ్గిడి శ్రీశైలం

ఆలేరు, ఆగష్టు 31, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో 8వ వార్డుకు చెందిన ఎగ్గిడి శ్రీశైలంకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ గురువారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎగ్గిడి శ్రీశైలం నివాసంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు పొరల సతీష్, అంగడి ఆంజనేయులు, క్రే అజయ్, వర్రే రమేస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్, కుళ్ల నర్సింహులు, పెరపు రాములు, కమ్మంపల్లి శ్రీరాములు, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సహకరిస్తా

త్రిపురారం,31ఆగష్టు,ప్రభాతవార్త:




జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకునేందుకు గ్రామంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలలో తనవంతు సహకారం ఉంటుందని సామాజిక కార్యకర్త మేకల వెంకట్ అన్నారు. మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో 9, 10 వార్డుల్లో గల వినాయక మంటపం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి తన వంతు ఖర్చులతో గురువారం పనులు ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ,దివంగత మాజి సర్పంచ్ మేకల శ్యాంసుందర్ స్పూర్తితో గ్రామంలో బడి,గుడి తదితర సామాజిక ఆస్తుల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జానకి రాములు, అక్కి కరుణాకర్, యాదయ్య, వెంకన్న, కాశయ్య,రాములు, మహేష్, వంశి, ప్రశాంత్ ,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యునిగా నాగిరెడ్డి

మిర్యాలగూడ రూరల్, ఆగష్టు 31 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ నల్ల గొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆదేశానుసారం బిజెపి జిల్లా కార్యవర్గ స్యునిగా మిర్యాలగూడ మ ండలం శ్రీనివా స్‌నగర్‌కు చెందిన సజ్జల నాగిరెడ్డి నియామకమయ్యారు. గురువారం నియామక ఉత్తర్వులు అందుకున్న నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని బిజెపి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షులు చల్లమళ్ల సీతారాంరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్, మండల అధ్యక్షులు పులి విద్యాసాగర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేందుకు సహకరించాలి: వీరారెడ్డి

ఆలేరు, ఆగష్టు 31, ప్రభాతవార్త:



ఆలేరు తహశీల్దార్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గం సంబంధించి ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని, స్వీప్ కార్యక్రమాలను వివరించారు. వచ్చే అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా వివిధ రాజకీయ పార్టీలు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీజేపీ పార్టీ తరపున చిరిగె శ్రీనివాస్, సీపీఐ పార్టీ తరపున మోరిగాడి రమేస్, టీడీపీ పార్టీ తరపున రాచర్ల నరసింహులు, బీఎస్‌పీ పార్టీ తరపున మోరిగాడి శ్రీశైలం, ఆలేరు తాహసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సభ్యులు చెక్క వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్

త్రిపురారం,31ఆగష్టు,ప్రభాతవార్త:



సోదరీమణులకు సోదరులు ఇచ్చే భరోసా రక్షాబంధన్. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని జరుపుకునే రాఖీ పౌర్ణమి వేడుకలను గురువారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఆనందోత్సాహాలమధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అభిమానానికి ,ఆప్యాయతకు ఆధరణకు మారుపేరు రుగా, కులమత వయోబేధం లేకుండా చిన్న,పెద్దలంతా తమ సోదరీమణులచే రాఖీ కట్టించుకుని మీకు రక్షణగా అండగా ఉంటామని భరోసా కల్పించే ఈ పవిత్ర వేడుకతో గ్రామాలలో సందడివాతావరణం నెలకొంది.రాఖీ కట్టించుకున్న తన సోదరులు ,తనకు జన్మనిచ్చిన తల్లిగారిల్లు సుఖశాంతులతో ,పాడిపంటలతో క్షేమంగా ఉండాలని ఆడపడుచులు ఆశీర్వదించే ఈ వేడుక అసాంతం ఉద్విగ్నభరితంగా జరుపుకున్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

మోతె, ఆగష్టు 31, ప్రభాతవార్త:

రాఖీ పౌర్ణమి వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మహిళలు వివిధ గ్రామాల నుంచి వారి ఇళ్లకు చేరుకొని తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి అనుబంధాన్ని పంచుకున్నారు. మహిళలు చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా రాఖీలు చేపట్టారు. దీంతో మహిళలు రాకపోకలతో గ్రామాల్లో సందడి నెలకొంది. రాఖీలు, స్వీట్లు కొనేందుకు వచ్చిన వారితో బేకరీలు, దుకాణాలు వద్ద సందడి నెలకొంది.



# వడ్డెర సంఘం మండల అధ్యక్షులుగా మధు

మోతె, ఆగష్టు 31, ప్రభాతవార్త:

వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన కుంచం మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులు వరికుప్పల నవీన్ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వడ్డెర కులాల హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ఆలకుంట బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఉపేందర్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు అంజి, శివరాత్రి గోపి పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం: గోదా శ్రీరాములు

ఆలేరు, ఆగష్టు 31, ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైన ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌లు అన్నారు. గురువారం ఆలేరులో జరిగిన సీపీఐ సీపీఎం ముఖ్యనాయకుల సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుంచి రాష్ట్ర వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై చైతన్యం తీసుకురావాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఐలి సత్తయ్య, సీపీఎం జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా రాఖీ వేడుకలు

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 31 ప్రభాతవార్త*

అన్నా చెల్లెలు నడుమ అత్మీయుతను పెంచే రాఖీ పండుగని గురువారం మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సోదరులకు రాఖీ కట్టెందుకు సుదూర ప్రాంతాల నుండి మహిళల రాకతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌కు అయన ఇద్దరు సోదరీమణులు రాఖీలు కట్టారు. మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సీనియర్ జర్నలిస్టు హమీదొద్దీన్‌తో పాటు సిబ్బందికి రాఖీలు కట్టి సోదరభాదం వ్యక్తం చేయగా ఎస్ఎఫ్ఐ విద్యార్థులు బాలికల హాస్టల్ విద్యార్థినిల చేత రాఖీలు కట్టించుకున్నారు. అనందోత్సవాల





నడుమ సంప్రదాయబద్దంగా రాఖీ పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ ఫేరోజ్, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, ఈ-పంచాయతీ సిబ్బంది నాగేంద్రచారి, వృద్ధి, ఫణికుమార్ తదితరులు కార్యాలయ సిబ్బందికి రాఖీలు దరింప చేశారు.

# పద్మశాలి కుల బాంధవులు సామూహిక యజ్ఞోపవీత ధారణ

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాథపురంలో శ్రావణమాసం గురువారం పౌర్ణమి తిథి పురస్కరించుకొని రక్షాబంధనం పర్వదినం సందర్భంగా రఘునాథపురం శివాలయంలో పద్మశాలి కుల బాంధవులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం సామూమిక యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని గ్రామ పౌరోహితులు ఆలయ అర్చకులు శనిగల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో గాయత్రి మంత్ర పఠనంతో సామూమిక యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు గొట్టిపాముల సత్తయ్య, వంగ వాసుదేవ్, గంజి పాండురంగం,



నల్ల పాండు, కటకం మధు, సామల భాస్కర్, భోగ రమేష్, వనం మల్లేశం, గొట్టిపాముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కి రాఖీ కట్టిన బుల్లెట్ మాధురి చంద్ర

*రాజాపేట ప్రభాతవార్త:*

రాఖీ పౌర్ణమి సందర్భంగా తాను ఎంతగానో అభిమానించే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్‌కి బుల్లెట్ మాధురి బుధవారం రాఖీ కట్టి నేను మీకు రక్ష, మీరు నాకు రక్ష, మనమంతా దేశానికి రక్ష అంటూ గొప్ప బంధాన్ని ముడి వేస్తూ మహిళల రక్షణకు బండి సంజయ్ ఎప్పుడు తోడుగా ఉండాలని, తన చివరి శ్వాస వరకు రాఖీ కట్టే అవకాశాన్ని తనకు కల్పించాలని కోరినట్లు మాధురి చంద్ర విలేకరులతో అన్నారు. అలాగే బండి సంజయ్ రక్షక్ ఇన్చార్జిగా ఉన్న సంకూరి శ్రీకాంత్‌కి కూడా రక్షాబంధన్ కట్టి బండి సంజయ్‌కు ఎల్లప్పుడూ తోడుగా ఉండి, కపాడుతూ ఉండాలని తనని కోరినట్టు మాధురి చంద్ర అన్నారు. బండి సంజయ్‌ను అభిమానించే ఏ వ్యక్తి అయినా అవమానాలు ఎదుర్కొని, బెదిరింపులకు భయ పడకుండా పార్టీ బలోపేతానికి పని చేస్తారని, నేను చేస్తుంది కూడా అదే అని చెప్పారు. బండి సంజయ్ మాధురికి అన్ని విధాల తోడుంటాననని, నీకు నీ అన్న ఉన్నాడనే భరోసా కల్పించినట్లు మాధురి అన్నారు. ఫైర్ బ్రాండ్‌కి రాఖీ కట్టే అరుదైన అవకాశాన్నిచ్చిన బండి సంజయ్ కుమార్‌కి మాధురి చంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు.



# సహజసిద్ధ రాఖీలు కట్టుకొని పండుగ

*రాజాపేట ప్రభాతవార్త:*



శ్రావణమాసంలో మాత్రమే పూసే సహజ సిద్ద రాఖీలతో పండుగ జరుపుకొని ప్రత్యేకంగా నిలిచారు. గురువారం రాఖీ పండుగ సందర్భంగా రాజాపేటలోని అతి పురాతన మహిమాన్విత దేవాదయ శాఖ పరిధిలోని శ్రీశివాలయంలో ఆవరణలో ఆలయ అర్చక స్వాములు వైరాగ్యం చంద్రశూఖర్చ పంతులు పెంచుతున్న పూల తోటలో పూసిన రాఖీ పుష్పాలను సేకరించిన ఉప్పల మనస్విని తన సోదరుడు మనిష్ తండ్రి రమేష్‌లకు సహజ సిద్ద రాఖీలను కట్టి పండుగ జరుపుకున్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఇలాగే రాఖీ పుష్పంతో పండుగ సహకరించిన వైరాగ్యం చంద్రశేఖర్ పంతులకు కృతజ్ఞతలు చెప్పారు. కొన్ని చోట్ల రాఖీ పుష్పాన్ని పాండవులు కౌరవులు పుష్పంగా పలుస్తారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా తనకెంతో అభినందనలు వచ్చాయని మనస్విని తెలిపింది. వినూత్నంగా పండగ జరుపుకోవడం తనకు సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.

# మార్కండేయ స్వామివారి ఆలయంలో సామూహిక యజ్ఞోపవిత కార్యక్రమం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామివారి ఆలయంలో పద్మశాలి కులస్తులు శ్రావణమాస పున్నమి సందర్భంగా గురువారం సామూహిక యజ్ఞోపవీత ఆర్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ అర్చకులు వైరాగ్యం చంద్రవేఖర్ పంతులు మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గాయత్రి మంత్ర పటణంతో సామూహికంగా యజ్ఞోపవీత కార్యక్రమాన్ని చేపట్టారు. యజ్ఞపవీత విశిష్టతను ఆయన తెలిపారు.

## పద్మశాలి శంఖారావానికి తరలిరండి

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట గ్రామంలోని మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో పద్మశాలి రాజకీయ శంఖారావానికి గోడ పత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈనెల 3వ తేదీ ఆదివారం రోజున హైదరాబాదులో సరూర్ నగర్‌లో జరుగుతున్న పద్మశాలి రాజకీయ శంఖారావానికి ప్రతి ఇంటికి ఒకరు, లేక ఇద్దరు చొప్పున హాజరై పద్మశాలీల సత్తా నిరూపించాలని, రాజకీయ రంగంలో మన వాటా మనం సాధించుకోవాలని, పద్మశాలి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆడెపు శ్రీశైలం, జగన్, పొట్టబత్తిని వెంకటేశం, ఆడెపు శేఖర్, సత్యం, రాజు, కడవేర్గు వెంకటేశం, సకినాల శ్రీనివాసులు, కొండా మార్కండేయులు, ఆడెపు గణేష్, చంద్రమౌళి, దత్తులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# రెండు దూడల జననం

*మోతె, ఆగస్టు 31, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నాగయ్యగూడెం గ్రామానికి చెందిన రైతు నరేందర్‌రావుకు చెందిన పాడి ఆవు కే ఈతలో రెండు దూడలకు జన్మనిచ్చింది. సాధారణంగా ఆవులు ఒక దూడకే జన్మనిస్తాయి. కానీ ఈ ఆవు ఒంగోలు జాతి లక్షణాలున్న నాటు ఆవు మొదటి ఈతలో ఒకే దూడకు జన్మనిచ్చిన ఈ ఆవు బుధవారం నాటి రెండో ఈతలో రెండు పెయ్య దూడలకు జన్మనిచ్చింది. దీంతో చుట్టుపక్కల రైతులు ఆవును, దూడలను చూసి వెలుతున్నారు.

# అనుబంధానికి ప్రతీకగా నిలిచే పండుగ రక్షాబంధన్

*పెన్‌పహాడ్, ఆగస్టు 31 ప్రభాతవార్త*

రాఖీ పండుగ వేడుకలను మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. రాఖీ రక్తసంబంధాలకు ప్రతీకను తెలియజేస్తుందని చెబుతారు. భారతీయ సంస్కృతికి, జీవన తత్వానికి రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని, అదే విధ ంగా రాఖీ రక్షణగా భావి ంచే ప్రత్యేక సంస్కృతి మనదని, అక్కా చెల్లెళ్లు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి తమను తాము రక్షించుకోవాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ సందర్భంగా వారి కుటుంబాలలో సందడిగా ఆనందంగా గడిపారు. అక్కా చెల్లెళ్లు అన్నాదమ్ముళకు రాఖీ కట్టి రక్షాబంధన్‌గావించారు. పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల ప్రజలకు ఎంపిపి నెమ్మాది భిక్షం, జడ్పీటీసి మామిడి అనిత అంజయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు శుభాకాంక్షలు తెలిపారు.

# రిటైర్డ్ కార్మికులకు ప్రత్యేక అభినందనలు

*సూర్యాపేట రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం శానిటేషన్ సిబ్బంది భిక్షమమ్మ, అక్కమ్మ, అంతమ్మల రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ కార్మికులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిటైర్ అయిన కార్మికులకు ఇన్నేళ్లుగా ప్రజలకు సేవలందించారని, ఇక నుండి మీరు ఆరోగ్యంగా ఉంటూ సుఖంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సురేష్, గౌసుద్దీన్, కార్మికుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు

# రాఖీలతో నిరసన కార్యక్రమం

*సూర్యాపేట రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త*

డీసీఎంఎస్ చైర్మన్ జానయ్య యాదవ్‌పై పెట్టిన కేసులను విరమించుకోవాలంటూ మండల పరిధిలోని వట్టె జానయ్య నివాసంలో మహిళలు రాఖీలతో జానయ్య యాదవ్‌పై మంత్రి వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ గురువారం నిరసన వ్యక్తం చేశారు. ప్రతి స ంవత్సరం రాఖీ పౌర్ణమి రోజున జానయ్య నివాసానికి వచ్చి రాఖీ పండుగను సంతోషంగా జరుపుకునే వాళ్లమని, ప్రస్తుతం జానయ్య, వారి కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెడుతూ వారి కుటుంబాన్ని, ఆడపడుచులను ఇంత భాదకు గురి చేస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దించే రోజు దగ్గర పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికి ఇవ్వాలి

## సీపీయం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూరు, ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రవేశపెట్టిన, దళిత బందు, చేతి వృత్తిదారులకు లక్ష రూపాయలు, బీసీ బంధు గృహలక్ష్మి పథకాలను షరతులు లేకుండా అర్హులైన పేదలందరికి ఇవ్వాలని, సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలుడుగు గ్రామంలో సీపీయం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికి అందడం లేదని, రాజకీయ నాయకుల జోక్యంతో పైరవీ కార్లకు, అన్ని విధాల ఆర్థికంగా ఉన్న వారి అనుచరులే అవి కాజేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను నీరుకారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం ప్రవేశపెట్టామని చెపుతున్న ప్రభుత్వం, పేదలకు అందించడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాలలో, రాజకీయ జోక్యం నివారించి రాజకీయాలకు అతీతంగా, సంబంధిత అధికారులతో గ్రామాలలోని పేదలను గుర్తించి వారి గ్రా ప్రజల సమక్షంలో, గ్రామ సభలలో ఎంపిక చేసి, ఎలాంటి షరతులు లేకుండా వారినిక ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందించాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలు గ్రామాలలో అనేక మంది, ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారందరికి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, అడిపు అంజమ్మ, అడేపు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ పునః నిర్మాణం భూమి పూజ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మల్లాపురం గ్రామంలో పురాతనమైన హనుమాన్ ఆలయము శిధిలావస్థలో ఉన్నది ఆ గుడి పునర్ నిర్మించాలన్న సంకల్పంతో గ్రామ పురోహితులు రామూర్తి శర్మ శివాలయ అర్చకులు మనీష్ శుక్ల పురోహితులతో గ్రామ సర్పంచ్ కర్రే వెంకటయ్య గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖ్య నిర్వాహన బాధ్యతలు మంత్రి బిక్షపతి, మాజీ రిటైర్ అగ్రికల్చర్ ఆఫీసర్ రామలింగం తీసుకున్నారు. 20 ఫీట్ల హనుమాన్ విగ్రహాన్ని నిర్మాణానికి చందాలుగా చింతకుంట్ల సోమిరెడ్డి రూ.15వేలు, కర్రే మల్లయ్య 50 బ్యాగ్‌ల సిమెంట్, ఆర్యవైశ్య సంఘం కృష్ణమూర్తి రూ.25వేలు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు జిన్న బాలరాజు, గుల్లెని భాస్కర్, జిడిమడ్ల కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు కర్రె మల్లేష్, గ్రామ పెద్దలు ఒగ్గు బిక్షపతి, బరిగే నర్సింహులు, బాలరాజు, గడసంతల ఆంజనేయులు, కారింగుల కృష్ణయ్య, దేవరుప్పల నరేందర్, దుద్దురు సిద్ధులు, మాజీ వార్డు సభ్యులు దుద్దురు రాజు, కర్రే చంద్రశేఖర్ గౌడ్, శ్రీశైలం, కర్రే జంగయ్య, ఇండ్ల కృష్ణయ్య, భజన భక్త మండలి సభ్యులు సిద్ధులు, రాజు, ప్రభాకర్ చారి, సత్తయ్య, మేస్త్రి, సంఘం ఉపాధ్యక్షులు బరిగే ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ శివరాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలువురు ప్రముఖులు


యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



చిట్యాలకు పదోన్నతిపై వెళ్తున్న ఏసీపీ శివరాం రెడ్డిని యాదగిరిగుట్టలో వారి యొక్క చాంబర్‌లో పలువురు ప్రముఖులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జహంగీర్, తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణ గౌడ్, మొహమ్మద్ జహీద్, బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ ఆసిఫ్, మునగవారు పాల్గొని వారిని సన్మానం చేయడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:




మండలంలోని రాయిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరు చెక్కును లబ్దిదారుడు జెట్ట సాగర్‌కు రూ.45వేల చెక్కును బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, సర్పంచ్ పంజాల సుమతి శ్రీనివాస్ గౌడ్, గ్రామ వాఖ అధ్యక్షులు పంజాల మల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ సంధ్య మధు, నాయకులు బెజ్జర బోయిన సత్యనారాయణ, గాజుల వెంకటేష్, మాధ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గానుగపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి మూడవసారి ఎమ్మెల్యేగా 60వేల మెజారిటీతో గెలవాలని తుర్కపల్లి మండల ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, మాదాపురం బిఆర్ఎస్ నాయకులు కలిసి మహారాష్ట్రలోని గానుగాపురంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరినాయక్, ఎస్ఎంసీ చైర్మన్ కోడూరి కొమరయ్య, సీతరాజు, కృష్ణ, ౧ పగిడిపల్లి నరేష్, సిద్ధంకి మహేష్, మహాదేవుని భాను, రాములు, లక్ష్మయ్య, మోహన్, కార్తీక్ పాల్గొన్నారు.

## పేద ఇంటి పెళ్లికి వరంగా కళ్యాణి లక్ష్మీ పథకం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండలంలోని మోరిపిరాల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన కళ్యాణ లోఈ్మ చెక్కును లబ్ధిదారులు అయిన బొంగు కరుణకి గ్రామ సర్పంచ్ సామ తిర్మల్ రెడిన్డ, మండల ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి మారయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్ సౌజన్యంతో సమకూర్చిన ఆర్థిక సహాయాలను గురువారం మండలంలోని మొగిళిపాక పాపయ్య తల్లి మొగళిపాక పాపయ్య తల్లి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా .. రూ.10వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న చలిచీమల స్వామి రూ.5వేలు, అనారోగ్యంతో మృతిచెందిన బొల్గుల నర్సింహ్ కుటుంబానికి రూ.5వేలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్యగౌడ్, మామిడి సత్తిరెడ్డి, యాస అంజిరెడ్డి, రచ్చ యాదగిరి, నరేంద్రచారి, జదిగే నర్సింహ్, తదితరులు పాల్గొన్నారు.

**-ఏజెఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో**

మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన శేక్‌గుంశ్, సుమన కుటుంబ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో వారికి ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి సంగారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.10వేలు టీ షాప్ పెట్టుకొనడానికి గురువారం ఫౌండేషన్ సభ్యులు అందించారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

వలిగొండ, ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నతమ్ముళ్ళు .. అక్కచెల్లెళ్ళు కలయికనే రాఖీ పౌర్ణమి ప్రత్యేకతగా జరుకోవడం ఆనవాయితీ. గురువారం మండలంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కస్తూర్భా గాంధీ ఆశ్రమ పాఠశాలలో స్థానిక పోలీసులకు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు రక్ష బంధం చేయడం జరిగింది. ఎస్సై పెండ్యాల ప్రభాకర్‌కు, ఏఎస్సై శ్యాసుందర్‌రెడ్డి పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఎస్సై విద్యార్థులను ఆశీర్వదించి అనుభవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# గొంగిడి మహేందర్‌రెడ్డికి రాఖీ కట్టిన నియోజకవర్గ మహిళలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి మహిళలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా రాఖీలు కట్టిన సోదరిమణులకు గొంగిడి మహేందర్‌రెడ్డి దీవేనలు అందజేశారు. రాఖీలు కట్టిన వారిలో అనసూయ, విజయ, కళ్లెం స్వామి తదితరులు ఉన్నారు.

# వైభవంగా బోనాల పండుగ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని నర్సయ్య గూడెం 5వ వార్డులో గురువారం బోనాల పండుగను అత్యంత వైభవంగా సాంప్రదాయసిద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది. బోనాల సందర్భంగా బంధువులు, మిత్రులు రావడంతో నర్సయ్యగూడెంలో వీధులన్నీ కోలాహలంగా కనిపించాయి. ఈ



కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ అలక సరిత, నాయకులు కంపసాటి అంజయ్య, కొప్పు లక్ష్మినారాయణ, రాంరెడ్డి,మలిగిరెడ్డి సైదిరెడ్డి, దుర్గారావు, బూజునూరు సైదిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, శ్రీను, నవీన్, కృష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

## - రూ.7లక్షల 50 వేలు నగదు స్వాధీనం

మేళ్లచెరువు ఆగస్ట్ 31 ప్రభాతవార్త

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కోదాడలో బెల్లంకొండ రాము ఇంటిలో అర్ధరాత్రి రూ.9లక్షల 50వేలు దోచుకున్న దొంగను కోదాడ ఎల్ఐసి ఆఫీస్ ప్రాంతంలో నేడు పోలీసులు పట్టుకున్నారని, అతని వద్ద నుంచి రూ.7లక్షల 50 వేల నగదు, తాళాలు పగలకొట్టే వస్తువులు స్వాధీనం చేసుకొని నేరస్తులైన గుబిలి సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్పీతెలిపారు. ఈ నేరస్తుడు కృష్ణా జిల్లా పెదకొండూరుకు చెందిన వ్యక్తి. ఇతను 15 సంవత్సరాల నుండి దొంగతనాలు చేస్తున్నాడని, ఇతనిపై ఏపిలో 45 కేసులు ఉన్నాయని వివరించారు. చాకచక్యంగా దొంగను



పట్టుకున్న కోదాడటౌన్ సిఐ రాము, ఎస్ఐ రామానుజనాయుడు, యాదవేంద్రారెడ్డితోపాటు పలువురు పోలీసులను ఎస్పీ అభినందించి రివార్డ్ అందజేశారు. ఈ సమావేశంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగస్ట్ 31 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లల గొప్పవరం కళ్యాణ లక్ష్మి

గుండాల ప్రభాతవార్త:

పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం, షాదీ ముబారక్ పథకం గొప్పవరం లాంటిదని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. గురువారం ఆమె కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని గుండాలలో 7, తుర్కలషాపురంలో 8, వెల్మజాలలో 8, మరిపడిగలో 7 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, జడ్పీటీసీ కొలుకొండ లక్ష్మీ, జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఖలీల్, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జక్కుల బిక్షమయ్య, దుంపల



శ్రీనివాస్, సంగి బాలకృష్ణ, చిందం వరలక్ష్మి ప్రకాష్, కుంచాల సుశీల అంజిరెడ్డి, మండల గిర్దావర్ వెంకటేశ్వర్లు, జూనియర్ సహాయకులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# నేడు విజయదుర్గ ఆలయంలో వరలక్ష్మి వ్రతం

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల విజయదుర్గ ఆలయంలో ఈనెల 1న సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గురువారం తెలిపారు. శ్రావణమాసం 3వశు క్రవారం సందర్భంగా ఆలయంలో అమ్మవారిని శాకాంబరిదేవిగా(కూరగాయలతో) అలంకరించడంతోపాటు సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నామన్నారు. ఈ వ్రతంలో పాల్గొనే భక్తులు ఉదయం 9.30కి ఆలయానికి రావాలన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# కన్నుల పండువగా యజ్ఞోపవీత ధారణ

కట్టంగూర్, ఆగస్టు 31 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పద్మశాలికాలనీలో గురువారం జంధ్యాల పౌర్ణమిని పురస్కరించుకొని స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యజ్ఞోపవీతధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పద్మశాలి సంఘం యువనేత గోశిక అంజన్‌కుమార్ మాట్లాడుతూ సంవత్సరంలో గాయత్రిలోపం జరిగినా అనుష్ఠాన లోపాలేమైన ఉన్నా వాటికి ప్రాయశ్చిత్తం చేసి నూతన యజ్ఞోపవీత ధారణ చేసుకోవడం అనాధిగా వస్తున్న ఆచారమన్నారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామడుగు శ్రీనివాసశర్మ, రాపోలు మల్లయ్య, గంజి వెంకటేశం, నల్ల పాండరి, ముశం ఉమేష్, గంజి గంగయ్య, గోశిక ఉమాపతి, శంకరయ్య, దేవులపల్లి శాంతికుమార్, శ్రీను,



ప్రసాద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య 18వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

మోటకొండూరు ప్రభాతవార్త:



మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో గాధగాని మల్లయ్య 18వ వర్ధంతి సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ హాజరై మల్లయ్య స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. గాధగాని మల్లయ్య ఆరెగూడెం గ్రామశాఖలో పార్టీ శాఖను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై గ్రామంలో ఎన్నో పోరాటాలు చేసిన నాయకుడు మల్లయ్య హనుమాన్ టెంపుల్ స్కూల్ స్థలం అక్రమాలకు గురైతుంటే గాధగాని మల్లయ్య ముందుండి పోరాటాలు చేసిన నాయకుడు మల్లయ్య ఆయన మరణం 18 సంవత్సరాలు అయిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, ఆరెగూడెం గ్రామశాఖ బాధ్యత వహించాలని అన్నారు. అదేవిధంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు బోళ్ల శ్రీనివాస్, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల కర్నాకర్, గాధగాని మల్లేశ, పేరబోయిన శంకర్, బిస పాండు, గాధగాని మని, గాధగాని కరుణాకర్, బాలస్వామి, బోలగాని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి రాఖీ కట్టిన కోడి అరుణ

చండూరు,31ఆగష్టు,ప్రభాతవార్త:



రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు సతీమణి అరుణ గురువారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగ విశిష్టతను, అన్న చెల్లెళ్ల ఆత్మీయ బంధాన్ని గురించి తెలియజేశారు. ఈ సందర్భంగాగాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు,కోడి ప్రీతి, కోడి శృతిలు ఉన్నారు

# ఉరుమడ్ల వాసి వేముల వెంకటేశానికి డాక్టరేట్

చిట్యాలరూరల్,ఆగస్టు 31 ప్రభాతవార్త

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన వేముల వెంకటేశానికి ఉత్తరప్రదేశ్ మోనాడ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మోనాడ్ యూనివర్సిటీ భౌతికశాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో నానో జింక్ ఆక్సైడ్



తిక్/ తిను ఫిలిమ్స్ ఫర్ గ్యాస్ సెన్సింగ్ ఎట్ వారింగ్ ఆపరేటింగ్ టెంపరేచర్స్ ఏకాంప్రహెన్సివ్ సింథసిస్ అండ్ క్యారక్టరైజేషన్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. ఆయన ప్రస్తుతం నల్గొండ జిల్లాలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. గురువారం మోనాడ్ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ ఘనశ్యామ్ చేతుల మీదుగా వెంకటేశం పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, గ్రామస్తులు, మిత్రులు అభినందించారు.

# కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

*తుంగతుర్తి 31 ప్రభాతవార్త*

కార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వల్లనే కార్మికులకు హక్కులు కలిగాయని అన్నారు. గత పాలకులు కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ ప్రమాదవశాత్తు ఎవరైన కార్మికుడు మరణిస్తే రూ.6 లక్షల 30 వేలు ప్రమాద భీమా కల్పించిన ఘనత కెసిఆర్‌కి దక్కిందన్నారు. సెప్టెంబర్ 1న మండల కేంద్రంలో జరిగే ర్యాలీకి భవన కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బిఆర్ఎస్‌కెవి మండల ఉపాధ్యక్షులు తూము వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు



బొంకూరి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు కూరపాటి సోమేష్, కుంభం మహేష్, రాజేష్, జనార్ధన్, నాగయ్య, ముత్తయ్య, వీరస్వామి, రామచంద్రు, జయమ్మ, రమణమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

*నూతనకల్ 31 ప్రభాతవార్త*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు గురువారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీలను కట్టి మధురమైన మిఠాయిలను తినిపించి తమ సోదర స్నేహభావాన్ని చాటుకున్నారు. సోదరులు తమ సోదరీమణులను ఆశీర్వదించి ఎల్లప్పుడు మీ వెన్నంటే ఉండి కాపాడతామని తమ సోదర ప్రేమను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదమ్ముల అక్క చెల్లెళ్ల పవిత్రమైన ప్రేమను తెలియజేసే ఘనమైన పండుగ రాఖీ పండుగ అని కుల మతాలకు అతీతంగా ఈ పండుగను సోదర భావంతో ప్రతి ఒక్కరు జరుపుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఎంపిటిసి-2 పన్నాల రమా



మల్లారెడ్డి, స్థానిక ఎస్ఐ నరేష్‌కు రాఖీ కట్టి తన సోదర భావాన్ని చాటి చెప్పారు. ఈ వేడుకలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

*నూతనకల్ 31 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఇటీవల నిర్మించిన గ్రామ దేవత శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి మాజీ మంత్రి టిపిసిసి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా ఆధ్యాత్మిక భావాన్ని కలిగి ఉండాలని అందరు సోదరభావంతో మెలగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, లింగాల రామచంద్రయ్య, వెంకన్న, డాక్టర్ కృష్ణయ్య, వెంకన్న, సత్తయ్య,



సీతరాములు, లింగయ్య, అవిలయ్య, యాకస్వామి, శ్రీనాథ్, అంజి, అశోక్, జనార్ధన్ మధు, మహేష్, లింగమూర్తి, వంశీ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*తిరుమలగిరి 31 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని పద్మశాలి కాలనీలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిద్ధాంతి కాశీ వేణు నేతృత్వంలో వేకువ జామునే ఉదయం 5 గంటలకు గణపతి పూజ, గాయత్రి మాత పూజ, మార్కండేయుని హోమం నిర్వహించారు. అనంతరం పద్మశాలీలు సామూహికంగా యజ్ఞో పవితం (జంధ్యాలు) వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మద్దూరి వెంకన్న, సంఘం సమన్వయకర్త వంగరి బ్రహ్మం, ఉపాధ్యక్షులు వంగరి సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఉమేష్, కోశాధికారి సోమనర్సయ్య,



కార్యవర్గ సభ్యులు, పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు సోమయ్య, మల్లయ్య, వెంకటయ్య, మురళి, రాజు, గోవర్ధన్, కృష్ణమూర్తి, రాములు, సోమకృష్ణ, సత్తయ్య, శేషగిరి, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులకు జీవం పోసిన నాయకుడు సిఎం కెసిఆర్

### - బిసి బంధు చెక్కుల పంపిణీ

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 31 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ..అభివృద్ధి సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తూ ఎన్నో రాష్ట్రాలు తెలంగాణలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను అనుసరిస్తునా న్నయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని నూతన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిసి బంధు ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు రూ.లక్ష చెక్కులను అందించారు. మరి ఈరోజు బిసి వర్గాలలోనిబడుగు, బలహీన వర్గాల కులవృత్తులకు జీవంపోస్తూ కార్మికుడు కార్మికుడిలాగే మిగిలిపోకుండా యజమానిలాగా మారాలని రూ.లక్ష సహాయం చేస్తూ కుల వృత్తులకు జీవం పోసిన నాయకుడు సిఎం కెసిఆర్ అనా న్నరు. అదేవిధంగా గతంలో పరిపాలించిన కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని... మళ్లీ ఆ పార్టీకి ఓటేస్తే ప్రజల జీవితాలు చీకటిలో మగ్గాలి స వస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 70ఏళ్లలో జరగని అభివృద్ధిని కేవలం మూడున్నర



సంవత్సరాలలో చేసి చూపించామన్నారు.మౌలిక రంగాల రూపకల్పన, ప్రభుత్వ సంస్థల ఏర్పాటు, ప్రజాసంక్షేమం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గంలోని బడుగు, బలహీన వర్గాలు బిసి కులవృత్తులలో 280 మంది లబ్దిదారులకు మొదటి విడతగా రూ.లక్ష చెక్కులను అందించడం జరుగుతుందని త్వరలో రెండవ విడత కూడా అమలుచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, బిసి కార్పోరేషన్ జిల్లా అధికారులు, మండల అధికారులు, ఎంపిడివోలు, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలకు రీ షెడ్యూల్ ప్రకటించాలి


*తిరుమలగిరి 31 ప్రభాతవార్త*



రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల కొరకు కోర్టు కేసులో ఉన్న స్టే సుప్రీంకోర్టు తొలగించినందున వెంటనే రీ షెడ్యూల్ ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ తిరుమలగిరి మండల అధ్యక్షుడు చల్లగుండ సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బదిలీల ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలని ఎన్నికల షెడ్యూల్ కన్న ముందే బదిలీలు జరపాలని కోరారు. రేపు జరగబోయే ఇందిరా పార్కు వద్ద మహా ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

## న్యాయవాదులపై భౌతిక దాడులు అమానుషం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 31 ప్రబాతవార్త*



దేశవ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడటం, హత్యలు గావించడం దారుణమని బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఒక న్యాయవాదిని తన ఛాంబర్‌లో ప్రత్యర్థులు తుపాకితో కాల్చి దారుణంగా హత్య కావించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా గురువారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులజోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. తనను నమ్ముకున్న తన క్లయింట్ పట్ల నిజాయితీగా కేసులు వాదిస్తున్న న్యాయవాదులపై ప్రతివాదులు భౌతిక దాడులకు పాల్పడటం, హత్యలు చేయడం అమానుషమన్నారు. న్యాయవాదుల రక్షణ కొరకు నా ్యయవాదులు రక్షణ చట్టాన్ని రూపొందించివెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకున్యాయవాదులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార ్యక్రమంలో న్యాయవాదులు చనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య, జక్కుల వీరయ్య, ఒట్టికూటి అంజయ ్య, ఎం.ఎస్.రాఘవరావు, ఉదారి యాదగిరి, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, మద్దుల నాగేశ్వరరావు, బెల్లంకొండ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 31:*



ముఖ్యమంత్రి కేసీఅర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఅర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి స్వగ్రామమైన అనుములలలో 7,8 వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఅర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, దొరేపల్లి వెంకటేశ్వర్లు, బాబోద్దీన్, రావుల లింగయ్య, మాతంగి కాశయ్య, జింకల ప్రసాద్, పిల్లి నాగరాజు, బొడ్డుపల్లి ఈదయ్య, జూపల్లి కృష్ణ, బొడ్డుపల్లి మురళి, శివర్ల చాల్మన్‌రాజు, పెరుమాళ్ల రాంబాబు, పోలే మధుసూదన్, సైదులు, నాయకలు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ బంధు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త :

మైనార్టీలకు ఆర్థికంగా చేయూత నివ్వడానికి తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ బంధు ప్రవేశపెట్టిందని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం ముధోల్ మండలంలోని మైనార్టీ బంధు పథకానికి ఎంపికైన 16 మంది లబ్ధిదారులకు ముదోల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ.లక్ష రూపాయల చొప్పున చెక్కులు మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మైనార్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక సంక్షేమ



పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మైనార్టీలకు పూర్తి సబ్సీడీతో రూ.లక్ష ఆర్థికసహాయం విడతల వారీగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడివో సురేష్ బాబు, బీఆర్ఎస్ ముదోల్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖాలిద్, ఎంపిటిసిలు ఆత్మస్వరూప్, బందారి గంగాధర్, తరోడా మాజీ సర్పంచ్ ఆరిఫ్ ఉద్దిన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, దేవన్న, బషీర్, అశోక్, మక్బుల్ అహ్మద్ తదతరులు పాల్గొన్నారు.

# అందవెల్లి తాత్కాలిక బ్రిడ్జి పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

**సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త

మండలంలోని అందవెల్లి పెద్దవాగు తాత్కాలిక బ్రిడ్జి పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



సంబంధిత అధికారులను ఆదే శించారు. గురువారం అందవెల్లి పెద్దవాగు బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాల కారణంగా బ్రిడ్జి కూలిపోవడంతో తాత్కాలికంగా పైపులతో బ్రిడ్జిని నిర్మించి కాగజ్‌నగర్ నుండి దహెగాంకు ప్రయాణికులు వెళ్లేలా ఇబ్బందులు లేకుండా చేశామని ఇటీవల వర్షాల కారణంగా బ్రిడ్జి పైప్‌లైన్ కొట్టుకు పోవడంతో ప్రస్తుతం వర్షాలు లేనందున రెండోసారి ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా బ్రిడ్జి తాత్కాలిక పైప్‌లైన్ పనులను



వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట కాగజ్ నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, అందవెల్లి,బోడెపెల్లి గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## నేరడిగొండలో ఘోర రోడ్డు ప్రమాదం

**-ప్రమాదంలో మహిళ మృతి, ఇద్దరికి గాయాలు**

నేరడిగొండ, ప్రభాతవార్త:



నేరడిగొండ మండల కేంద్రంలోని నీలిమ ఫ్యామిలీ దాబా ఎదురుగా జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన లింగన్న దంపతులు ఉపాధి నిమిత్తం నిర్మల్‌లో ఉండేవారు. రాఖీ పండుగ ఉండడం వల్ల నిర్మల్ నుంచి కనుగుట్టకు వచ్చారు. తిరిగి లింగన్న యొక్క తమ్ముడు కళ్యాణ్, భార్య నరసవ్వతో కలిసి నిర్మల్ వెళ్లేటప్పుడు మార్గ మధ్యలో నేరడిగొండ మండల



కేంద్రంలో నీలిమ ఫ్యామిలీ దాబా ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై లింగన్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. వేగంగా వస్తున్న లింగన్న ద్విచక్ర వాహనం యూటర్న్ తీసుకున్న కార్‌ని వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టడంతో నరసవ్వ తలకు తీవ్ర గాయమై అక్కడిక్కడే మృతి చెందింది. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు కళ్యాణ్, లింగన్న అనే ఎంహెచ్ఐ అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం నిర్మల్ ఏరియా ఆస్పత్రికి తరలించగా, నరసవ్వ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## లఘు చిత్రాన్ని రూపొందించిన వెంకటేష్‌ను అభినందించిన గ్రామస్తులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

ఈనెల 2న రవీంద్ర భారతిలోని ప్రివ్యూ థియేటర్‌లో దావకానకు వెళ్దాం అనే లఘు చిత్రని ప్రదర్శించడం జరుగుతుందని కుమ్రం వెంకటేష్ అన్నారు. చిత్రీకరించిన లఘు చిత్రాలను హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో పైడి జైరాజ్ ప్రీవ్వ్యు థియేటర్‌లో సినివారం కార్యక్రమంలో ప్రదర్శించడానికి ఇంద్రవెల్లి మండలం పిట్టబొంగరం గ్రామానికి చెందిన కుమ్రం వెంకటేష్ ఎంపికైనట్లు భాసాసంస్కృతి శాఖ సంచాలకులు డాక్టర్ హరికృష్ణ ద్వారా సమాచారం అందుకున్నారు. ఈమేరకు సెప్టెంబర్ 2న తేదీన ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎంపికైన 35లఘు చిత్రాలు పాటలను హైదరాబాద్‌లోని ప్రివ్యూ థియేటర్‌లో ప్రదర్శించుకున్నారు. రవీంద్ర భారతిలో షార్ట్ ఫిలిం ప్రదర్శించుకోవడం తమకెంతో గర్వంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## శిశుమందిర్‌లో ఘనంగా రక్షాబంధన్

**- ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన విద్యార్థులు**

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ ఉత్సవాన్ని గురువారం రోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు కొండావార్ సంజీవ్, కార్యదర్శి కంది మానాజీ, సహ కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, సభ్యులుశ్రీకాంత్, ప్రధానాచార్యులు సారథి రాజు, ఆచార్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కమిటి సభ్యులు బందారి శ్రీకాంత్, రక్షాబంధన్ విశిష్టతను తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు రాఖీలు కట్టుకుని రక్షా బంధన్ చేసు కున్నారు. విఠోలి, తరోడా, చించాల, సింగన్‌గాం, దహగాం, కర్బాల, దౌలతాబాద్, ముధోల్ మండల కేంద్రంలో ప్రధాన వీధులు ప్రభుత్వ, ప్రవైటే కార్యాలయాలైన బ్యాంకులు, ఆసుపత్రులు, పోలీస్‌స్టే షన్‌లో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్ శాసన సభ్యులు జి.విఠ ల్‌రెడ్డిని విద్యార్థులు కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభా కాంక్షలు తెలియ జేశారు. ఇందులో ప్రధానోపాధ్యాయులు సారథి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలోనూ రాఖీ పండుగ సంబరాలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

అక్కా చెల్లెలు అన్నదమ్ముల మధ్య అనురాగాలకు ప్రత్యేకగా నిలిచే రాఖీ పండుగను గురువారం మచ్చాపూర్ తండాలో ఘనంగా జరుపుకున్నారు. అన్నదమ్ముల ఇంటికి చేరుకున్న సోదరీమణులు తమ అనుబంధాన్ని చాటేలా రాఖీలు కట్టి తమ బంధాన్ని మరింత బలంగా చేకూర్చాలని స్వీట్లు తినిపించి ఆశీర్వాదాలు పొందారు. ఈసందర్భంగా బంజారా యువసేన నాయకులు సంజీవ్ నాయక్‌న ఆగ్రామ సోదరీమణులంతా కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## అన్నాచెల్లెల అక్కా తమ్ముళ్ల అప్యాయతకు ప్రతీరూపం రక్షాబంధన్

**- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి రాఖీ కట్టిన తన సోదరీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి రక్షాబందన్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఆయన సోదరీమణి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. తోబుట్టువుల మధ్య రాఖీ పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల మధ్య అనుబంధం, ఆప్యాయతలకు ప్రతిరూపం రక్షాబంధన్ అని మంత్రి అన్నారు.

## సీఎం ఓస్‌డి కూతురు పెళ్లికి హాజరైన మంత్రి అల్లోల

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఓఎస్‌డి శ్రీధర్‌రావు దేశ్‌పాండే కూతురు వివాహానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణరెడ్డి గురువారం హాజరయ్యారు. హైదరాబాద్‌లోని తుర్కాయంజల్‌లోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన ఈ వివాహానికి మంత్రి హాజరై ‌నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వెంట పలువురు టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన హోంగార్డుకు ఆత్మీయ వీడ్కోలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



పోలీసుశాఖలో గత 40 సంవత్సరాలు హోంగార్డుగా భైంసా యూనిట్ నందు విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న సిందే బలరాం హోంగార్డుకు నంబర్ 348కు జిల్లా పోలీసుల ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ చల్లా ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ వీరన్న కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వీరన్న పూలమాలవేసి శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డు అధికారులు పోలీసు కానిస్టేబుల్ చేయవల్సిన ప్రతీ ఒక్క విధులను సమానంగా నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యాలయాల భద్రత, రాత్రి గస్తీ, బందోబస్తులలో హోంగార్డుల పాత్ర ఎంతో కీలకమైందని కొనియాడారు. హోంగార్డు అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన ఆర్ఐ హోంగార్డు ద్వారా తన దృష్టికి తీసుకువస్తే మీ సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా ఉన్నతాధికారులకు మీ సమస్యలు వివరించి పరిష్కరించే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్ఐ రామకృష్ణ, ఆర్ఐ రాంనిరంజన్, ఎంటిఓ వినోద్, దేవరావు, హోంగార్డు కుటుంబ సభ్యులు, హోంగార్డు అధికారులు ఉన్నారు

# ఐక్యంగా పనిచేయండి అండగా ఉంటా

## సూర్యాపేటలో బిజెపి గెలుపు ఖాయం
## బిజెపి సమావేశంలో తరుణ్‌చుగ్ పిలుపు


సన్మానిస్తున్న దృశ్యం

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఎన్నికల వేడి ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సమాయాత్తం కండి అంతా ఐక్యంగా పనిచేయండని పార్టీ అండగా ఉంటుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి తరుణ్‌చుగ్ అన్నారు. సూర్యాపేటలో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల ముఖ్య నాయకులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి గెలిచే మొదటి నియోజకవర్గం సూర్యాపేట అన్నారు. 2014, 2018 ఎన్నికల్లో పార్టీ కొంత బలహీనంగా ఉన్నప్పటికీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామన్నారు. నేడు బిజెపి గ్రామాల్లో పటిష్టంగా ఉందని, కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందన్నారు. అర్హులందరికీ పథకాలను అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. అందరూ ఐక్యంగా అహర్నిశలు శ్రమించి పనిచేయాలని పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. సూర్యాపేటలో సంకినేని వెంకటేశ్వరరావును గెలిపిస్తే మంత్రిని చేసే భాద్యత తనదేనని హామీ ఇచ్చారు. సెంట్రల్ పార్టీ సర్వే ప్రకారం కష్టపడి పనిచేస్తే 12 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందనున్నట్లు ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టే కార్యక్రమాలతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలపై పోరాడాలని ప్రజలను చైతన్యపరచాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో నెలకొన్న వర్గపోరును అనుకూలంగా మల్చుకుని ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో, బూత్‌లో చిత్తశుద్ధితో పనిచేసి బిజెపిని గెలిపించాలన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శృతి, కోదాడ, సూర్యాపేట, హుజూర్ నగర్,తుంగతుర్తి నియోజకవర్గాల ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.

# యూరియా ధరలకు రెక్కలొచ్చాయి..


యూరియా కోసం బారులుతీరిన రైతులు

## బ్లాక్‌లో యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నా..పట్టించుకోని అధికారులు

**మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** కరుణించని వరుణుడు.కలిసిరాని కాలంతో కష్టాల కడలిలో కర్షకుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ప్రస్తుత వానాకాలం సీజన్ ఆయకట్టు ప్రాంతంలో సాగు నీరు విడుదల చేయకపోవడంతో ఆయకట్టు,ఆయకట్టేతర ప్రాంతాల్లోని బోర్లు, బావులు, చిన్న నీటి వనరుల ద్వారా అరాకొర సాగు చేస్తున్న వ్యవసాయానికి అవసరమైన ఎరువుల సరఫరాలో వ్యవసాయాధికారులు ముందస్తుచూపు కొరవడంతో రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో లేకపోయింది. వ్యవసాయాధికారులు పక్కా ప్రణాళికతో అవసరమైన యూరియా నిలువలను అందుబాటులో ఉంచకపోవడంతో రైతులు అధిక ధరలకు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు. దీంతో రైతులు పనులు మానుకొని యూరియా కొరకు దుఖాణాలు ముందు బారులు తీరి రూ.267 రూపాయలకు విక్రయించాల్సిన యూరియా బస్తా రూ.350లకు కొనుగోలు చేసే పరిస్థితి దాపురించిందని పలువురు వాపోయారు. ఎరువుల విక్రయాన్ని సంబంధిత అధికారులు నిఘా కొరవడంతో ప్రైవేట్ వ్యాపారుస్తుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. అదే విధంగా మండలంలోని తడకమళ్ల, మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల వద్ద రైతులు బారులు తీరిన విషయం విధితమే. మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్‌లో పంటల వివరాలు నమోదు చేసుకున్నప్పటికీ అధికారులు అవసరమైన ఎరువుల సరఫరాలో విఫలమైనట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

# వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలతో సమీక్ష సమావేశం




## వైద్యులు చికిత్సతో పాటు వివిధ శాఖల సమన్వయంతో నివారణ చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** వచ్చేరెండు నెలలు డెంగ్యూ, సీజనల్ జ్వరాలు వ్యాపించి ఉన్నందున, వైద్యులు చికిత్సతో పాటు వివిధ శాఖల సమన్వయంతో నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. జ్వరంతో వచ్చిన రోగులకు డెంగ్యూ రాపిడ్ కిట్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పిహెచ్‌సిలకు డెంగ్యూ రాపిడ్ కిట్‌లను సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పిహెచ్‌సిల వారిగా జ్వరం కేసులు ఎన్ని వచ్చాయి, డెంగ్యూ రాపిడ్ కిట్ టెస్ట్ ఎంత మందికి చేశారు తెలుసుకున్నారు. డెంగ్యూ రాపిడ్ టెస్ట్ ద్వారా డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి బ్లడ్ శాంపిల్స్ పంపించి నిర్దారణ అయిన తర్వాత డెంగ్యూ పాజిటివ్‌గా ప్రకటించాలని తెలిపారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు శాంపిల్స్ పంపించేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఆదేశించారు. సెప్టెంబర్ 2వ తేదిన మీ సేవా స్లాట్ బుక్‌చేసుకొని సంబంధిత తేదిలలో ప్రభుత్వజిల్లా ఆస్పత్రికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నెల 20 క్యాంప్‌లు నిర్వహించాలని ప్రతి రెండు నెలలకు పిహెచ్‌సిపరిధిలో క్యాంప్ నిర్వహించాలని ఆదేశించారు. ఫ్లోరోసిస్ కేసులు జిల్లాలో 42 ఉన్నాయని, అంగవైకల్యం లేదని, జాయింట్ పెయిన్స్ మాత్రమే ఉన్నట్లు డాక్టర్లు వివరించారు. జిల్లాలో 74 మందిని గుర్తించి 32 మందిని ఎన్‌ఆర్‌సి సెంటర్‌కు పంపించినట్లు తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా ఆరు నియోజకవర్గంలో ప్రతిమంగళవారం ఎంతమందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. సమీక్షించి పిహెచ్‌సి పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు అందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రికి పంపాలని అన్నారు. పిహెచ్‌సిలో ఏఎన్‌సి చెకప్‌కు వచ్చే 4298 గర్భిణీలకు భోజనం అందించినట్లు మహిళాశిశు సంక్షేమ శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కొండల్ రావు, డిసిహెచ్‌ఎస్ డా.మాతృ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.లచ్చు, మహిళా, శిశుసంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో రాఖీ పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. శ్రావణమాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగను ప్రతి ఏటా జరుపుకుంటారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా రెండు రోజులుగా రాఖీల కొనుగోళ్లు జరిగాయి. ఈ ఏడాది అత్యంత ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. అక్కా చెల్లెళ్లు తమ సోదరుల వద్దకు చేరుకుని రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రేమానురాగాలను పంచుకున్నారు. జిల్లా వ్యాప్తంగా రాఖీ పండుగ సందడి నెలకొంది. సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి ఇంట్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రి సోదరి రేణుక ప్రతి ఏటా రాఖీ కట్టి ఆశీర్వాదాలు తీసుకుంటుంది. ఈ సంవత్సరం ఆమె అమెరికాలో ఉండడంతో అక్కడి నుండి పంపించిన రాఖీని మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి తయన తనయురాలు లాహిరి మంత్రికి రాఖీని కట్టారు. అదే విధంగా సోదరుడు వేమన్‌రెడ్డికి కూడా లాహిరి రాఖీ కట్టి ఆశీర్వాదాలు పొందారు. సూర్యాపేటలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కూడా రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాల నడుమ వేడుకలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యాపేట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో సంతోషిమాత జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఖీ ఉత్సవాన్ని నిర్వహించి భక్తుల సహకారంతో తయారు చేయించిన బంగారు ముత్యాల హారాన్ని, బంగారు రాఖీని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ దంపతుల చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించి రాఖీ వేడుకలు నిర్వహించారు. భక్తులు రాఖీలు కట్టుకున్నారు. సంతోషిమాతకు ఉద్యాపన వ్రతం, వడి బియ్యం, మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ సంతోషిమాత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా బడుగల లింగయ్యయాదవ్‌కు రాఖీలు కట్టారు. అదే విధంగా పట్టణంలోని 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్‌ఆలీ ఆధ్వర్య ంలో రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి వేడుకల్లో పాల్గొనగా మహిళలు పెద్ద సంఖ్యలో ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి



**వలిగొండ, ప్రభాతవార్త :** వలిగొండ పట్టణానికి చెందిన ఎమ్మె పాండు, కల్పన కూతురు భావన వివాహం గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో జరగగా భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, లక్ష్మయ్య, మల్లేశం, ఎడవెల్లి క్రాంతికుమార్, పొలెపాక భిక్షపతి, మాజీ జడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ పలుసం రమేష్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా రాఖీ వేడుకలు



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** రక్షా బంధన్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్లఓ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్‌కు మహిళా శిశుసంక్షేమ అధికారిణి కృష్ణవేణి,ఐసిడిఎస్ సిబ్బంది రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.